

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
మెదక్
సోమవారం | 27 జనవరి 2025 | www.navatelangana.com





శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో స్పోర్ట్స్ ఫెస్ట్

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

రిపబ్లిక్ డే సందర్భంగా బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో కేవిఆర్ పాఠశాల, శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల వ్యవస్థాపకులు కొత్వాల్ హరి కృష్ణా రెడ్డి, కొత్వాల్ స్పందన రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో వార్షిక క్రీడోత్సవం (స్పోర్ట్స్ ఫెస్ట్) కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో విద్యార్థులు, విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాల్లో పాల్గొని గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు, విద్యార్థుల తల్లితండ్రులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను ముఖ్య అతిథులుగా హాజరైన పలువురు పాఠశాల కరెస్పాండంట్ లు, స్థానిక నాయకులు, మీడియా ప్రతినిధుల చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల వ్యవస్థాపకులు కొత్వాల్ హరి కృష్ణా రెడ్డి,కొత్వాల్ స్పందన రెడ్డి మాట్లాడుతూ ప్రతియొక్కరు క్రీడాల్లో పాల్గొనాలని అన్నారు. శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడోత్సవం (స్పోర్ట్స్ ఫెస్ట్) లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం పాల్గొన్న ప్రతియొక్కరికి ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమం ఘనంగా జరుపుకోవడంలో పాత్ర వహించిన పాఠశాల సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో గుండ్ల మహేందర్ రెడ్డి,కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి,సుమతి, పవిత్ర,లోకనాదం, సింహాచలం, డి.కిషోర్,డి. శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, రామకృష్ణ, చంద్రశేఖర్,విద్యార్థుల తల్లితండ్రులు, శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల, కేవిఆర్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సెయింట్ ఆంథోనీస్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి, పట్టణంలోని స్థానిక శాంతి నగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ (రిపబ్లిక్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో సెయింట్ ఆంథోనీస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.కరుణాకర్‌రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, పాఠశాల డైరెక్టర్ ఈ.విజయకుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.అరుణారెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ యల్.ప్రదీప్ కుమార్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన గావించి, పటాన్ని పూలమాలలతో అలంకరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు .,పాఠశాలలో సామూహికంగా జాతీయ జెండాకు ప్రణామం చేసి, జాతీయ గీతాలాపన చేశారు. తదుపరి ఎన్‌సీసీ విద్యార్థులతో ఎన్‌సీసీ అధికారి గొడుగు వేంకటేశం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా రైఫిల్ షూటింగ్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం సర్టిఫికెట్లను అందజేసింది. గణతంత్ర దినోత్సవ సందర్భంగా డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. భారతరాజ్యాంగం అమలులోకి వచ్చిన 26 వ జనవరి రోజునూ యావత్ భారతదేశమంతటా రిపబ్లిక్ డే గా (గణతంత్ర దినోత్సవంగా) జరుపుకుంటున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సభలో మైక్ విసిరేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

మైక్ ఇవ్వకుండా రెండు మైకులు చేతిలో పట్టుకున్న ఎమ్మెల్యే
జిల్లా గ్రంధాలయ చైర్మన్‌కు ఎక్కడి ప్రోటోకాల్
అధికారులను అడగండి మాకు ప్రోటోకాల్ ఉంది

నవతెలంగాణ-కౌడిపల్లి



సభలో మైక్ విసిరేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆగ్రహంతో మీరే సమావేశాన్ని చేసుకోండి అంటూ వెళ్లిపోయారు. జిల్లా గ్రంధాల చైర్మన్ ఎక్కడి ప్రోటోకాలని ఆవేదన వ్యక్తం చెందారు. ఆదివారం మండల పరిధిలోని వెంకటాపూర్ ఆర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం రసాబసాగా సాగింది. గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అయితే మధ్యాహ్నం ఒంటి గంటకి ప్రత్యేక అధికారి సాయిబాబా మండల అధికారులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి సమావేశానికి హాజరవుతున్నారని అప్పటివరకు కార్యక్రమాన్ని ప్రారంభించొద్దని మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్త మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు గుంజరి ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ నాయకులు పట్టుబట్టారు. దీంతో అధికారులకు కాంగ్రెస్ వర్గీయులకు బిఆర్ఎస్ నాయకులకు మాటలు యుద్ధం నడిచింది. పోలీసులు కలగజేసుకొని ఇరువర్గాలను శాంతింపజేశారు. అయితే కార్యక్రమం కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించాలని డిఎల్పిఓ సాయిబాబా తెలపడంతో బిఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డారు లబ్ధిదారులు సమావేశ వేదికపై పేర్లు చదివినప్పటికీ ఎవరిని వెళ్లకుండా అడ్డుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరయ్యారు. అధికారుల తీరును ఖండించారు. ప్రోటోకాల్ అని రాజకీయాలు చేస్తే నష్టపోయేది ప్రజలే అని అలాంటి ప్రజలకు నష్టం జరిగితే తాను చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి హెచ్చరించారు. మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి సభా స్థలికి చేరుకొని లబ్ధిదారులకు ధృవపత్రాలను అందించే క్రమంలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఎమ్మెల్యేగా ధృవపత్రాలు అందించాలని సుహాసిని రెడ్డి సూచించగా ఆగ్రహంతో సభ నుంచి ఎమ్మెల్యే సునీత రెడ్డి వెళ్లిపోయారు. సంక్షేమ పథకాలు ఎవరి దయాదాక్షిణ్యాలతో రాలేవని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సర్వేలు నిర్వహించి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎన్నుకొని ఎంపిక చేయడం జరిగిందన్నారు. సునీత రెడ్డి సభా వేదికను పంచుకుంటేనే చూసి ఓర్వలేకున్నారు, అలాంటిది ప్రజా సమస్యలను ఎలా పరిష్కరిస్తారని సుహాసిని రెడ్డి మండిపడ్డారు ఏదేమైనాప్పటికీ నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం గందరగోళం రసాభాసగా సాగింది పేర్లు నమోదు కాని లబ్ధిదారులు తిరిగి మండల కేంద్రం ప్రత్యేక ప్రజాపాలన కౌంటర్లు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ తహశీల్దార్ ఆంజనేయులు డిప్యూటీ తహశీల్దార్ మహమ్మద్ జహీర్, ఆర్ ఐ శ్రీహరి పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

....

ఉత్సహాభరితంగా సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు ప్రారంభం

- పార్టీ జెండాను ఆవిష్కరించిన మీడియం బాబురావు
- స్వచ్ఛందంగా పని చేసిన వాలంటీర్స్
- పలు రాజకీయ తీర్మానాల ఆమదోం
- కార్మిక వర్గం ఆత్మీయ ఆథిధ్యం:చుక్క రాములు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సీతారాం ఏచూరి నగర్‌లోని మల్లు స్వరాజ్యం ప్రాంగణంలో సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలు ఆదివారం ఉత్సహాభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభం సందర్భంగా అరుణపతాకాన్ని మాజీ ఎంపీ మీడియం బాబురావు ఆవిష్కరించారు. అనంతరం మోహన కల్చరల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో చిన్నారులు ఓ అరుణ పతాకమా..అంటూ నృత్యం చేశారు. అమరవీరుల స్థూపానికి ప్రకాశ్‌కరత్, బీవీ రాఘవులు, విజయరాఘవన్, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు కె.హేమలత, అరుణ్‌కుమార్, పుణ్యవతి, చెరుపల్లి సీతారాములు, జి.నాగయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, టి.సాగర్, డీజీ నర్సింహారావు, జాన్‌వెస్లీ, జ్యోతి, చుక్క రాములు, మల్లు లక్ష్మి, పాలడుగు బాస్కర్, పి.ప్రభాకర్, అబ్బాస్ ఇతర ప్రతినిధులు అమరులకు నివాళ్లు అర్పించారు. ప్రతినిధుల సభను ఆ పార్టీ జాతీయ సమన్వయ కర్త ప్రకాశ్‌కరత్ ప్రారంభిస్తూ ప్రసంగించారు. మహాసభలకు జి.నాగయ్య, టి.జ్యోతి, పోతినేని సుదర్శన్, జాన్‌వెస్లీ, అబ్బాస్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రకాశ్‌కరత్ మాట్లాడుతూ బీజేపీకి హిందుత్వ, కార్పొరేట రెండు స్థంబాల్లాంటివని స్పష్టం చేశారు. ఆ రెండు ధోరణులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరమందన్నారు. విశాల ప్రజా ఉద్యమాల ద్వారానే బీజేపీని వెనక్కు కొట్టగలమని స్పష్టం చేశారు. బీజేపీకి హిందుత్వ ఎజెండాలో ఏలాంటి మార్పుల్లేవని స్పష్టం చేశారు. రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సభలో రాజకీయ తీర్మానాన్ని ఆమోదానికి పెడుతూ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే పరిస్థితిలో లేవు అన్నారు. సమస్యలపై పని చేసేందుకు కలిసొస్తే బీఆర్ఎస్‌తో... బీజేపీకి వ్యతిరేకంగా ముందుకొస్తే కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలనేది రాజకీయ విధానంగా చర్చించబోతున్నామన్నారు. స్వతంత్రంగా బలపడుతునూ వామపక్ష, లౌకిక శక్తులతో ఐక్య పోరాటాలు చేయాల్సి ఉందన్నారు. ప్రతినిధులకు స్వాగతం పలుకుతూ ఆహ్వాన సంఘం చైర్మెన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు మాట్లాడారు. పలుతీర్మానాలు ఆమోదించారు. కార్యదర్శి నివేదిక తర్వాత జిల్లాలు, రంగాల వారిగా చర్చలు జరిపిన ప్రతినిధులు వాటిని ప్రజెంటేషన్ ఇచ్చారు.

పారిశ్రామిక కార్మిక వర్గం ఆత్మీయ ఆథిధ్యం:చుక్క రాములు

పార్టీ రాష్ట్ర మహాసభలకు హాజరైన నాయకులు, ప్రతినిధులకు స్వాగతం తెలుపుతూ ఆహ్వాన సంఘం చైర్మెన్ చుక్క రాములు మాట్లాడుతూ మహాసభల నిర్వహణ బాధ్యతను పారిశ్రామిక కార్మిక వర్గం భుజంపై వేసుకుని నాలుగు రోజులు పాటు అయ్యే ఖర్చుల్ని కార్మికులేత తమ వేతన సొమ్ముతో భరిస్తున్నారన్నారు. సంగారెడ్డిఉద్యమం చిన్నదైనప్పటికీ మహాసభల్ని నిర్వహించే బృహత్తర కర్తవ్యాన్ని కార్మికులు తమ భుజస్కందాలపై వేసుకున్నారన్నారు. సాయుధ రైతాంగ పోరాటం సాగిన మెతుకు సీమ మెదక్ గడ్డలో రాష్ట్ర మహాసభలు తొలిసారి నిర్వహించుకోవడం సంతోషంగా ఉం దన్నారు. మెదక్, గజ్వేల్, సిద్దిపేట ప్రాంతాలపై తెలంగాణ సాయుధ పోరాట ప్రభావంతోనే ప్రజాతంత్ర ఉద్యమాల బలపడ్డాయన్నారు. కేవల్ కిషన్ పార్టీ దళాలలో సుందరయ్య సంబంధాలు పెట్టుకుని ఉద్యమాలు నిర్మించారన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో రామారావు పంపాట్కర్ నేతృత్వంలో కమ్యూనిస్టు పార్టీ విస్తరించిందన్నారు. 1952 తొలి ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థులు గజ్వేల్, సిద్దిపేట, రామాయంపేట ప్రాంతాల్లో విజయం సాధించిన పరిస్థితి ఉందన్నారు. ఆ పోరాటాల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో సీపీఐ(ఎం) అనేక ప్రజా పోరాటాలు నడుపుతుందన్నారు. ప్రజా బాహుళ్యం నుంచి విరాళాలు సేకరించడం ప్రధాన అంశంగా ఉండాలన్న పార్టీ అఖిలభారత కమిటీ నిర్ణయాన్ని శక్తి మేరకు సంగారెడ్డి జిల్లాలో అమలు చేశామన్నారు.





































రామప్పలో సంగారెడ్డి వాసుల గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



గణతంత్ర దినోత్సవం, జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని పోతిరెడ్డిపల్లిలోని శ్రీ వేంకట సాయి (ఫ్రెండ్స్) అసోసియేషన్ అధ్యక్షులు శంకరి విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 18 కుటుంబ సభ్యులు (36 మంది) వరంగల్, ములుగు జిల్లాల పరిధిలోని పర్యాటక ప్రాంతాలు వేయిస్తంభాలగుడి, భద్రకాళి, రామప్ప దేవాలయాలు, లక్నవరంలను సందర్శించారు. యునెస్కోతో గుర్తింపు పొందిన వారసత్వ కట్టడమైన శ్రీ కాకతీ రుద్రేశ్వర(రామప్ప) దేవాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి ఎందరో వీరుల త్యాగఫలితమే ఈ రిపబ్లిక్ దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వ వెంకటేశం, సభ్యులు నాయికోటి రామప్ప, తెరుపల్లి అల్లంరెడ్డి, డి.నారాయణరెడ్డి, పి.ప్రకాష్, కే.సంగయ్య యం. శ్రీనివాసరెడ్డి, పి.నారాయ ణరెడ్డి, పి.బస్వరాజ్,జి.వెంకన్న, ఏ.లక్ష్మారెడ్డి, బి.శ్రీనివాస్ లక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీధర్, యం.విజయభాస్కర్ యన్.నర్సింహారెడ్డిలు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

చంద్రమ్మ భౌతికకాయానికి నివాళ్లర్పించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్



బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మండలాధ్యక్షులు పెద్దబాయి ప్రభుయాదవ్ మాతృమూర్తి చెంద్రమ్మ మృతి చెందారు. విషయం తెల్సుకున్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆదివారం హెూతి(కె) గ్రామానికి వెళ్లి చెంద్రమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ప్యాక్స్ చైర్మెన్ మచ్చేందర్ ,ఎస్సీ సెల్ నియోజకర్గ అధ్యక్షులు బండిమోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, అశోక్ రెడ్డి, నామ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటు వివిధ కార్యాలయాల్లో ఉదయాన్నే మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పాఠశాలల విద్యార్థులు వీధుల గుండా తిరుగుతూ 'భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలతో హోరెత్తించారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలిపారు. ఉత్తమ సేవలు, ఉద్యోగులకు, సీఎం క్రీడా పోటీల్లో పథకాలు సాధించిన క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు అందించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర, టీజీ ఐఐసి చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్‌ఓ పద్మజారాణి, అదనపు ఎస్పి సంజీవరావు, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు బహూకరించా రు. పోలీస్ శాఖ,వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, డెయిరీ, పశువైద్య, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వివిధ శాఖలు ప్రదర్శించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఇందిరమ్మ ఇళ్ల నమూనాతో కూడిన హౌసింగ్ శకటం ప్రజలను ఆకట్టుకుంది.

ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ప్రభుత్వ పాఠశాలల బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వల్లూరు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని జాతులను ఏకృతం చేసి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలనేదే రాజ్యాంగ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అర్హులందరికీ షరతులు లేకుండా ఇవ్వాలన్నారు. పథకాలకు షరతులు పెట్టి ఎగనామం పెట్టే పరిస్థితి చేయకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మెన్ కాసాల బుచ్చిరెడ్డి, టీఎన్ జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, వరలక్ష్మి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పట్టణాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ చెన్నూరి రూపేష్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయగీతాలాపన చేసారు. అనంతరం సిబ్బందికి, సంగారెడ్డి జిల్లా ప్రజలందరికి 76 వ గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఈ రోజును గణతంత్ర్య దినోత్సవంగా జరుపుకుం టున్నామని గుర్తుచేశారు. ఎన్ని కులాలు, మతాలు ఉన్నప్పటికీ మనం దరం ప్రశాంతంగా ఉన్నామంటే అందుకు ముఖ్య కారణం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీఆర్‌బి ఇన్‌స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ రమేష్,రూరల్‌ఇన్‌స్పెక్టర్, ఆనంద్, ఆర్‌ఐలు రాజశేఖర్, రామరావ్, డానియల్, శ్రీనివాస్, సూపరింటెండెంట్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సాయుధ పోలీసుదళ కార్యాలయం

76 వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సాయుధ పోలీసుదళ కార్యాలయంలో ఏఆర్ డీఎస్పీ నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయగీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు రాజశేఖర్, రామరావ్, శ్రీనివాస్, డేనియల్ సిబ్బంది పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. స్వేచ్ఛ, స్వతంత్రం, రాజ్యాంగ ప్రతిఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే అంబేద్కర్ ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్పా, మాజీ ఆత్మ చైర్మెన్‌లు విజయ్‌కుమార్, పంటా రెడ్డి, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్,పాక్స్ చైర్మన్ మచ్చేందర్,మాజి మున్సిపల్ చైర్మన్ తంజిమ్,మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్ శేరి, సీనియర్ నాయకులు నామ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ కార్యాలయాల్లో..

ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రామ్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరెడ్డి ,అర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో డిప్యూటీ మహమ్మద్ సాబీర్, ఆర్అండ్‌బి కార్యాలయంలో డిప్యూటీ శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్, స్థానిక కోర్టు నందు సీనియర్ సివిల్ జడ్జి సూర్యనారాయణ, పోలీస్ స్టేషన్లో డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, ఆర్టీసీ డిపోలో డిఎం జాకీర్ హుస్సేన్, ఎం.వి.ఐ కార్యాలయంలో ఎంవిఐ వెంకట్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నర్సింలు, సీపీఐ(ఎం) కార్యాలయంలో బి రామచందర్, శ్రామిక్ విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ శివ బాబు, స్థానిక కమ్యూనిటీ వైద్యశాలలో సుప్రండెంట్ డాక్టర్ శ్రీధర్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడి బిక్షపతి, ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్‌ఓ అఫ్రోజ్, అల్లన పరిశ్రమలో జిఎం శర్మలు జెండాలను ఆవిష్కరించారు.

జహీరాబాద్ పట్టణంలోని భారత్ గ్యాస్ (ఉత్తమ్ గ్యాస్)కార్యాలయం వద్ద ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. వీరుల త్యాగాలకు నివాళ్లర్పిస్తూ.. భారతదేశం మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ కుమార్, శికారి గోపాల్, పి.జి.ఈశ్వర్, చెంగల్ జైపాల్, శికారి శ్రీనివాస్, పట్వారీ రాజు, యం.జగదీశ్వర్, ముబీన్, జగనాథ్‌రెడ్డి, గోపాల్, ప్రవీణ్ కుమార్,క్రిష్ణ,కిరణ్ కుమార్,దిలీప్, భాస్కర్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని తహసీల్దార్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సంబురాల్లో ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ సెట్కార్ పాల్గొన్నారు.. మొదటగా ఉదయం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో జండా ఆవిష్కరణలలో పాల్గొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే వేరువేరుగా జెండా ఆవిష్కరించారు. అనంతరంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశా లలకు సంబంధించిన విద్యార్థులు వారి వివిధ నాటకాలను నృత్యాలను ప్రదర్శించారు. వివిధ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులలో ఉత్తమ అధికారులను గుర్తించి వారికి బహుమతిని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్‌లకు సంబంధించిన ఉన్నతాధికారులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఉపాధ్యా యులు యాజమాన్య బృందం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్, వైస్ చైర్మన్ దారంశంకర్ సెట్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : పటాన్‌చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జిహెచ్‌ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో, తహసీల్దార్స్, ముదిరాజ్ భవన్, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలల విద్యార్థలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లోకార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి జైపాల్, తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎంఈఓ నాగేశ్వర్, సీఐ వినాయక్‌రెడ్డి,ట్రాఫిక్ సీఐలాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్లో మరియు తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని వివిధ గ్రామాల్లోగణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. రామచంద్రాపురం డివిజన్లోని వార్డు కార్యాలయం, వివిధ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలు, కాలనీల్లో కార్పొరేటర్ పుష్ప నగేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు. భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి డివిజన్లోని వివిధ కాలనీల్లో నిర్వహించిన గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మున్సిపాల్టీ పరిధిలోని కాలనీలలో, గ్రామాల్లో ఘనతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మహారత్న కంపెనీలలో ఒకటైన భెల్ కంపెనీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భరణిధర్ రాజా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం టౌన్షిప్ లోని వివిధ పాఠశాలలు నిర్వహించిన గౌరవ వందనం కవాతును తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు, సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు, సాహసోపేత విన్యాసాలు అక్కడికి వచ్చిన వారందరినీ ఎంతగానో ఆకట్టుకున్నా యి. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారికి అతిథులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జనరల్ మేనేజర్లు, అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, అసోసియేషన్ కార్యవర్గాలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

భెల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి అనంతరం అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

జోగిపేట : జోగిపేట పట్టణంలోని మున్సిఫ్ కోర్టు వద్ద మేజిస్ట్రేట్ ధనలక్ష్మి, ఆర్‌డీవో కార్యాయలం వద్ద ఆర్‌డీవో పాండు, తహశీల్దార్ కార్యాల యం వద్ద తహశీల్దార్ విష్ణు సాగర్, మున్సిపాలిటీలో కమిషనర్ తిరుపతి, ఎంపీపీ కార్యాలయం వద్ద ఎంపీడీవో రాజేష్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో సీఐ అనిల్‌కుమార్, చేనేత సంఘం వద్ద చైర్మన్ వర్కల అశోక్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎంపీటీసీ వెంకటేశం, బీఆర్ఎస్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌లతో పాటు పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి ఆయా పాఠశాలల్లో, కోర్టులో బహుమతులను ప్రదానం చేశారు.

ఐడీఏబొల్లారం : స్థానిక పోచమ్మబస్తీ, వైయస్సార్ కాలనీ, కొత్త బస్టాండ్, మల్లన్న బస్తీల్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వి.చంద్రారెడ్డి పాల్గొన్నారు. అధికారులు, స్థానిక నాయకులు ప్రజలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి.. స్వాతంత్ర్య సమర యోధులు, అమరవీరులు, భారత రాజ్యాంగ రూపకర్తలకు జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదన్నారు. దృఢమైన భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు విశ్వాసాన్ని కలిగి ఉండి గౌరవించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ సీఐ రవీందర్ రెడ్డి, అధికారు లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, అనిల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, నర్సింహారాజు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, చక్రపాణి, చంద్రారెడ్డి, వెంకటయ్య, రాజ్ గోపాల్, దిననాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ, జె.జె సింగ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ముందుగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ మహేష్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించగా.. మున్సిపల్ కార్యాలయం ఆవరణ లో కమిషనర్ ఉమా, తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ సరస్వతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర సమర యోధులను గుర్తు చేసుకుంటూ వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ నాయకులందరిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఉషాకిరణ్ సభ్యులు, పీఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట పట్టణంలో సిస్‌ఐ చర్చ్ ఫాదర్ ఆధ్వరంలో విస్డం రైసింగ్ ఫౌండేషన్ సభ్యులు గణతంత్ర దినోత్సవ వేడుకలును ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మహనీయులను స్మరించు కున్నారు. ఈ వేడుకల్లో ఫౌండేషన్ సభ్యులు యెల్లెష, కె. శ్రీనివాస్, పి.శ్రీనివాస్, అరవిందరావు, సుభాష్, ఆర్.సురేందర్, నర్సింలు, అరుణ్, ప్రేమ్ కుమార్, కె.రాజు, సత్యానందం, విష్ణు, దివాకర్, నరేష్, సందీప్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మనూర్ : నాగలిగిద్దా, మనూర్ మండల కేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో, పోలీస్ స్టేషన్ ల వద్ద, గ్రామ పంచాయతీ కార్యాలయం, బ్యాంకులు, మండల పరిషత్ రెవెన్యూ కార్యాలయాల దగ్గర సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్‌రావు, ఎస్సైలు సాయిలు, శంకరయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కంది : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ తదితర ప్రభుత్వ కార్యాలయల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి.. ఘనంగా గణతంత్ర దినత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ మల్లేశ్, ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ప్రభుత్వ అధికారులు, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు, పాఠశాలల వద్ద ప్రథమ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీల వద్ద గ్రామ కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్, ఎంపీడీవో, స్థానిక ఎస్సై, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు



































బొల్లారం రెవెన్యూ ఆఫీసర్‌కు ఉత్తమ సేవా అవార్డు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో బొల్లారం మున్సిపాల్టీ రెవెన్యూ ఆఫీసర్ నర్సింహులు ఉత్తమ సేవా అవార్డును కలెక్టర్ క్రాంతి వల్లూరు చేతులు మీదుగా అందుకు న్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన సమర్థవం తంగా నిర్వహించడంలో క్రియాశీలకంగా వ్యవ హరించినందున, ఆస్తి పన్ను వసూళ్లలో మంచి ప్రగతి సాధించిన, మున్సిపాలిటీ ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించినందున కమిషనర్ మంగతాయారు సిఫారసుతో ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా నర్సింహులు సంతోషం వ్యక్తం చేస్తూ.. కలెక్టర్‌కి, కమిషనర్‌కి, పాలకవర్గానికి, తోటి సహోద్యోగులకు, పట్టణ ప్రజలకు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

తడ్కల్ హాస్టల్ వార్డన్‌కు ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-కంగ్టి

తడ్కల్, కంగ్టి హాస్టల్ వార్డన్ రామప్పను ఎస్సి వెల్ఫేర్ విభాగంలో ఉత్తమ ఆఫీసర్‌గా ఎన్నుకుని 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, వెల్ఫేర్ జిల్లా అధికారి శ్రీనివాస్‌లు అందించి అభినంచారు. మారుమూల ప్రాంతంలోని రెండు హాస్టళ్ళలోని విద్యార్థులకు రామప్ప నిరంతరం అందుబాటులో ఉంటు, నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. వారి బాగోగులు చూస్తూ, సెలవులో సైతం విద్యార్థులకు స్వయంగా ట్యూషన్ చెప్తూ పదో తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తున్నాడు. దాంతో ఆయన సేవలు గుర్తించిన ప్రభు త్వం ఆయనకు ఉత్తమ అవార్డు అందించారు. తనకు ఈ ప్రశంసా పత్రం అందించినందుకు రామప్ప కృతజ్ఞతలు తెలిపారు.

శివన్నగూడెంకి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు

నవతెలంగాణ-కొండాపూర్



గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో అధికారుల సేవలు గుర్తించి వారికి ఉత్తమ అవార్డులు అందజేశారు. అందులో భాగంగా మండలంలోని శివన్నగూడెం గ్రామపంచాయతీకి ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కింది. శివన్నగూడెం కార్యదర్శి ప్రసన్న టిజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్, గ్రామ యువకులు సహకరించడం వల్లనే ఇది సాధ్యమైందని ప్రసన్న తెలిపారు.

కేతకిని సందర్శించిన ఆర్అండ్‌బి స్పెషల్ సెక్రటరీ



నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర ఆర్అండ్‌బి స్పెషల్ సెక్రటరీ హరి చంద్ర ఆదివారం సందర్శించారు. ముందుగా ఆలయ అర్చకులు, అధికా రులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అధికారులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఆమె వెంట జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, ఐసిడిఎస్ పిడి లలిత కుమారి, డిహెచ్ఎల్ పల్లవి, ఆర్డీవో రామ్ రెడ్డి, తహసిల్దార్ తిరుమలరావు, మండల పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ తదితరులున్నారు.

పదిలో ప్రతిభచాటిన విద్యార్థికి బహుమతి

నవతెలంగాణ-రాయికోడ్



మండల కేంద్రమైన రాయికోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023-2024 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థికి నగదు బహుమతి అందజేశారు. టాపర్‌గా నిలిచిన శంషాద్దీన్‌పూర్ గ్రామానికి చెందిన మధుకర్‌ను అదే పాఠశాలలో 2001-2002 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యాంస్థలు ఎంఈఓ అంజయ్యతో శాలువా పూలమాలలతో సన్మానించి.. రూ. 10,000 నగదు బహుమతి అందజేశారు. విద్యార్థిని అభినందించారు. ఈ ఏడాది టాపర్‌గా నిలిచిన ఇద్దరికీ కూడా నగదు బహుమతి అందజేస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగులప్ప,జనార్దన్ సాయిరాం శెట్కార్,గోపాల్, నదరి రమేష్, హన్మంత్ రావు,అంజనేయులు,జనార్దన్, శివ ప్రసాద్, హన్మాగౌడ్,ఎంఈఓ అంజయ్య ఉపాధ్యాయులు వినోద, ఖైరత్ అలీ,రజిని, సునంద, సంగీత, సునీతదేవి తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ ఫోటో పెట్టకపోవడం సిగ్గుచేటు




నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మనూరు మండలం మాయికోడ్ గ్రామంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫోటో పెట్టకపోవడం సిగ్గుచేటని అంబేద్కర్, కేవీపీఎస్ సంఘం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా రమేష్, అనిల్, శ్రీకాంత్‌లు మాట్లాడుతూ.. అధికారులకు స్వాతంత్రా నికి, గణతంత్రానికి తేడా తెలియడం లేదని విమర్శించారు. గ్రామ సెక్రెటరీ సంతోష్ అంబేద్కర్ ఫోటో పెట్టకుండా నిర్లక్ష్యం చేశాడని.. ఒక వివక్ష రూపంతో అంబేద్కర్ ఫోటో పెట్టలేదని ఆరోపించారు. ఈ అంశంపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

గొల్లగూడెంలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-సదాశివపేట



నాటికశాల జగదీష్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొల్లేగూడెం గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఫైనల్‌మ్యాచ్‌లో నందికంది వర్సెస్ గొల్లగూడెం గ్రామ టీమ్‌లు తలపడగా.. గొల్లగూడెం గ్రామం విజేతగా నిలిచింది. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి హాజరై.. ఫైనల్ మ్యాచ్ విజేత గొల్లగూడెం గ్రామానికి రూ.30,000 బహుమతి, ట్రోఫీ అందజేశారు. రన్నర్ అప్‌గా నిలిచిన నందికంది గ్రామానికి రూ.15,000 బహుమతి అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. క్రీడలు శారీరక ఉల్లాసానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ రామ్ రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సిద్ధన్న, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పత్రాలు పంపిణీ

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని సాయిపేట గ్రామంలో 43 మందికి నూతన రేషన్‌కార్డుల, 161 మందికి ఇందిరమ్మ ఇండ్ల, 280 మందికి రైతు భరోసా, 15 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధి పత్రాలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడిఓ శశి ప్రభ, డిప్యూటీ తహసీల్దార్ షంబిరెడ్డి, సెక్రటరీ మల్లేశం, మాజీ సర్పంచ్ వీరన్న తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ
మెదక్
3
సోమవారం | 27 జనవరి 2025 | www.navatelangana.com

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-మనోహరాబాద్



గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని నాయకులు మన్నె కళ్యాణ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కొనాయపల్లి పిటి గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఐదు లక్షల రూపాయల సిసి రోడ్డు మంజూరు అయింది. గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు మన్నే కళ్యాణ్ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి సహకారంతో గ్రామంలో నూతన సిసి రోడ్ ని ప్రారంభానికి భూమి పూజ చేశారు. అలాగే గ్రామానికి చెందిన రావణకోల్ రామచందర్ ఆరోగ్య స్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకున్న మన్య కళ్యాణ్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చొరవతో మంజూరైన 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును రామ్ చందర్ భార్య రేణుకకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గం సతీష్ గౌడ్, బక్క సుధాకర్ యాదగిరి, భానుచందర్, విశాల్, మన్నే శ్రీనివాస్, మన్నే నరేష్, తూమ్ మురళి, తూమ్ నరేష్‌పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

నవతెలంగాణ-శివ్వంపేట



గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తప్పకుండా అందజేస్తామని మండల ప్రత్యేకాధికారి ప్రతాప్ సింగ్ అన్నారు. ప్రజాపాలన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం మండలంలోని శబాష్ పల్లి గ్రామంలో నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ నాగేశ్వర్‌లతో కలిసి ఆదివారం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా లబ్ధిదారులకు ప్రొసిడింగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ వేణుగోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు లక్ష్మీకాంతారావు, చింతల కరుణాకర్ రెడ్డి, పులిమామిడి నవీన్ గుప్త, గోమారం మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

108 డ్రైవర్ల కమిషన్ల కక్కుర్తి



- ఆపదలో ఉన్నవారి ప్రాణాలతో ఆడుకుంటున్న108 డ్రైవర్లు
- అడ్మిషన్ కే రూ. 27 వేల బిల్లు చూసి అవాక్కైనా రోగి బంధువులు

నవతెలంగాణ-రామాయంపేట : రోగి బంధువులు చెప్పింది ఏ హాస్పిటల్ అయినా.. తీసుకెళ్లేది మాత్రం కమిషన్ ఇచ్చే ఆసుపత్రికే.. రోడ్డు ప్రమాదాలు జరిగినా, ఇతర ఏ అత్యవసర సమయంలో అయినా సహాయం చేయాల్సిన 108 అంబులెన్స్ సేవలు. ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించి ప్రాణాలు కాపాడడంలో సహాయం అందించేవి 108 వాహనాలు. కానీ కొంతమంది 108 డ్రైవర్ల కమిషన్ల కక్కుర్తి, ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న బాధితుల జీవితాలను మరింత ప్రమాదంలోకి నెట్టేస్తోంది. శనివారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అయితే గాయాలు తీవ్రంగా ఉండటంతో, డాక్టర్ అతడిని హైదరాబాద్ పెద్ద ఆసుపత్రికి తరలించాలని సూచించారు. 108 అంబులెన్స్ సేవల ద్వారా ప్రశాంత్‌ను హైదరాబాద్ తరలించినప్పటికీ, బాధితుల కుటుంబ సభ్యుల కోరిక ప్రకారం సూరారం మల్లారెడ్డి హాస్పిటల్‌కి తీసుకెళ్లకుండా, డ్రైవర్ మరో ప్రైవేటు హాస్పిటల్‌కి తీసుకెళ్లాడు.



మెడికల్ కాలేజ్ అయిన మల్లారెడ్డి హాస్పిటల్‌లో బిల్లులు తీసుకోరని చెప్పడంతో వచ్చిన రోగి బంధువులు, ఆ ప్రైవేట్ హాస్పిటల్‌లో అడ్మిషన్ కోసం రూ.27,000 చెల్లించాలని చెప్పడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. డబ్బులు ఏమీ తీసుకోరని చెప్తే వచ్చామని, ఇలాగైతే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే వారమని ఆసుపత్రిలో అడగగా, ఇది మల్లారెడ్డి హాస్పిటల్ కాదని, ప్రైవేట్ హాస్పిటల్ అని తెలిపినట్లు బాధితులు నవ తెలంగాణ విలేకరితో తెలిపారు. దీనిపై డ్రైవర్‌ను ప్రశ్నించగా, అతడు దురుసుగా మాట్లాడి, ఇక్కడి నుంచి "మల్లారెడ్డి హాస్పిటల్‌కి వెళ్లాలంటే ప్రైవేట్ వాహనం ఏర్పాటు చేసుకోండి" అని నిర్లక్ష్యపు సూచన ఇచ్చాడు. ప్రమాదంలో గాయపడ్డ ప్రశాంత్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పటికీ, డ్రైవర్ ప్రైవేట్ ఆసుపత్రి ఇచ్చే కమిషన్ల కోసం, బాధితుడి పరిస్థితిని పూర్తిగా పట్టించుకోక ప్రాణాలతో చెలగాటమాడాడు.



డ్రైవర్లపై ఉన్నతాధికారుల నియంత్రణ కరువు

108 వాహనాలు అత్యవసర చికిత్స అందించడానికి, బాధితులను అత్యవసర సమయంలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సమీపంలోని ఆసుపత్రికి తరలించడానికి ప్రభుత్వం తరపున నిర్వహిస్తున్నారు. కానీ, డ్రైవర్ల వ్యక్తిగత ప్రయోజనాల కోసం, కమిషన్ల కక్కుర్తితో బాధితులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. 108 వాహనాల డ్రైవర్లపై సంబంధిత ఉన్నతాధికారుల నియంత్రణ కరువవడంతో, వారు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ పర్యవేక్షణలో ఉండే ఈ సేవలు, ప్రైవేట్ ఆసుపత్రుల కమిషన్ లావాదేవీలకు దాసోహం కావడం వల్ల, 108 వాహనాలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తోంది. అక్రమాలకు పాల్పడే ఇలాంటి డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిబంధనలు విధించి, సంబంధిత అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగాల్సిన అవసరం ఉంది.

అర్హులకు ప్రొసీడింగ్ పత్రాలు

నవతెలంగాణ-నిజాంపేట



మండలంలోని నందగోకుల్ గ్రామంలో ప్రజా సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ప్రత్యేక అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ అర్హత ఉండి లబ్ధి పొందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని నచ్చజెప్పారు. అనంతరం నాలుగు పథకాలకు అర్హత కలిగిన వారి పేర్లను వినిపిస్తూ వారికి ప్రొసీడింగ్ పత్రాలను కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఎంపీడీవో రాజిరెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శిలు, ఏఈఓ, లు, బాల్ రెడ్డి, భూపతి రెడ్డి ,అందె స్వామి, బాలరాజు, స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే ఆరోగ్యశ్రీ పథకం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



ఎస్సీల ఏ,బి,సి,డిల వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తూ మాదిగ జాతిని ముందుండి నడిపించిన ఘనత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు దక్కుతుందని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాదిగ లెక్చరర్స్ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీపతి సురేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఉద్యమ ఫలితమే అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ప్రసాద్, జర్నలిస్ట్ సాయిలు, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మస్కూర్ కిరణ్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ప్రతాప్, రాజు, భాను, బాబు, దయాకర్, కార్తిక్ పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేషన్ ప్రదర్శనలో విద్యార్థి యశ్వంత్

నవతెలంగాణ -పాపన్నపేట



తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వారు నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ ప్రదర్శనలో నాగ్సాన్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి పోలబోయిన యశ్వంత్ పాల్గొన్నారు. "పాఠశాలలో వృథా నీటితో ఆటోమెటిక్ గా యూరినల్స్ క్లీనింగ్" రాష్ట్ర స్థాయిలో ఎంపిక కాబడి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో నాగ్సాన్ పల్లి పంచాయతీ కార్యదర్శి దుర్గాభవాని చేతుల మీదుగా విలేజ్ ఇన్నోవేటర్ అవార్డ్‌ని అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంకిషన్, గైడ్ టీచర్ అశోక్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి,గ్రామ పెద్దలు నర్సింలు,పార్శ నర్సింలు, మహిపాల్ రెడ్డి, ఇంద్రశేనా రెడ్డి, అంతు శ్రీనివాస్ మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రారంభం

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల పరిధి ధర్మారం గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ పథకాలకు ఆదివారం కలిసి శ్రీకారం చుట్టారు. వివిధ రకాల పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు బాండ్లను అందజేసి మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపిక ఇంతటితో ఆగేది లేదని ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులైన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎవరు అధైర్య పడద్దన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు మల్లేశం చారి అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పోలీసుల జోక్యంతో సమస్య పరిష్కారం

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని గూడూరు గ్రామంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న తీవ్రమైన సమస్య పోలీసుల జోక్యంతో పరిష్కారమైనది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గూడూరు గ్రామానికి చెందిన కటికే బంగి గత కొంతకాలంగా శివ్వంపేటలో నివాసముంటూ అనారోగ్యంతో మరణించాడు. బంగి అంతిమ సంస్కారాలను గూడూరు ఒక వర్గానికి చెందిన ప్రార్థన స్థలం పక్కన గల అదేవర్గానికి చెందిన స్మశానవాటికలో నిర్వహించేందుకు ఆ వర్గం వారు ఏర్పాట్లు చేస్తుండగా అందుకు గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. ఇక్కడి జనవాసాల మధ్య స్మశానవాటిక ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని, గతంలోనే ఒక మహిళ చనిపోగా ఇక్కడే ఖననం చేయొద్దని తెలిపితే, ఇక నుంచి ఇక్కడ ఎవ్వరిని పెట్టమని గ్రామ శివారులో గల వేరొక ప్రాంతంలో నిర్వహించుకుంటామని ఒప్పందం జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, ఎస్ఐ మధుకర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని ఇరువర్గాలతో చర్చించి స్థల పరిశీలన చేసి, సంబంధించిన పత్రాలను పరిశీలించి, భూమిని కొలతలు వేసి స్థలం వివాదాన్ని పరిష్కారం చేశారు. అనంతరం బంగి అంతిమ సంస్కారాలను నిర్వహించారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి


- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్క బాధితుడికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుల అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం లో సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్ర బోస్‌తో పాటు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



నవతెలంగాణ- కౌడిపల్లి

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కౌడిపల్లి మండలంలోని రాయిలపూర్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల క్రితం విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలకు రాయిలపూర్ మాజీ సర్పంచ్ కుర్మశేకులు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ లు సహకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాయిల పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి, మాజీ ఉపసర్పంచ్ సంజీవ్, సంతోష్‌నర్సింలు, రాజేశ్వరరావు, వెంకటేష్, యువకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయంలో జెండావిష్కరణ

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ ఎం.జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్,తహశీల్దార్ ఎన్. విజయలక్ష్మి డిప్యూటీ తహశీల్దార్ ఎం.ప్రభుదాస్, డిటి ఎన్.శ్రీకాంత్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్, సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సౌభాగ్యం

- అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- పలు గ్రామాల్లో లబ్ధిదారులకు పత్రాల పంపిణీ













నవతెలంగాణ-జోగిపేట, చౌటకూర్

ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సౌభాగ్యం లక్ష్యంగా రాష్ట్రంలో నూతన పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. జోగిపేట మండల పరిధిలోని నేరేడు గుంటలో, పుల్కల్ మండలంలోని ఇసోజీపేట గ్రామంలో నాలుగు నూతన సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమని, ప్రభుత్వ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నా రు. గ్రామసభలు ప్రశాంతంగా కొనసాగుతాయన్నారు. 1992లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇసోజీపేటలో నిరుపేద కుటుంబాలకు 200 ఎకరాల భూమి పంపిణీ చేశానని.. అలాగే నేరడిగుంటలో గతం లో 250 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్టు చెప్పారు. త్వరలో రూ.168 కోట్లతో సింగూరు ప్రాజెక్టు నుంచి అందోల్ నియోజకవర్గంలోని పంట పొలాలకు నీరు అందించే పంట కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో విద్యా వైద్య కళాశాలలో ఏర్పాటుచేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న పీహెచ్సీ సెంటర్ స్థలాన్ని పరిశీలించారు. అలాగే సుల్తాన్పూర్ గ్రామ శివారులో పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి త్వరలో శంకుస్థాపన చేస్తానన్నారు. ఈ కార్యక్రమాల్లో జోగిపేటలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్డిఓ పిడి జ్యోతి, ఆందోల్ ఆర్డిఓ పాండు, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ చలపతిరావు, మండల స్పెషల్ ఆఫీసర్ గీత, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ ఎస్.జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్ రెడ్డి, చేనేత సంఘ అధ్యక్షులు వర్కల అశోక్, నాయకులు శివరాజ్, రాజిరెడ్డి, వీర్ మల్లప్ప, పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, ఎంపీడీవో ఆనంద్ మేరీ, ఎమ్మార్వో కృష్ణ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, జోగిపేట సిఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా గ్రామసభలు ఎంత దోహదపడ్డాయన్నారు. గ్రామసభల ద్వారా తీసుకున్న దరఖాస్తులకు అనుగుణంగానే, గణతంత్ర దినోత్సవం ఇచ్చిన మాట ప్రకారం ప్రెసిడెంట్ అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ వై.ప్రభు, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ సదాకుల కుమార్, తహసీల్దార్ అనిత,ఎంపీడీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, గొల్లపల్లి సొసైటీ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, మండల సీనియర్ నాయకులు తదితరులున్నారు.

జహీరాబాద్ : మండలంలోని చిరాకుపల్లిలో అర్హులకు నాలుగు సంక్షేమ పథకాల ధృవీకరణ పత్రాలను తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యస్.గిరిధర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాలశాఖ స్పెషల్ సెక్రటరీ హరిచందన, అడిషనల్ కలెక్టర్ మాధురిలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12 వేలు అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్‌రెడ్డి, ఎమ్మార్వో రమేష్, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రెడ్డి, అగ్రికల్చర్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.జోలెరెడ్డి, జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సోసైటి చైర్మన్లు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో సంక్షేమ పథకాల ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను నిజమైన అర్హులను గుర్తించి వారికీ మాత్రమే పథకాలు అందేలా చూస్తామన్నారు.రాష్టంలో గత పదేళ్లుగా కనుమరుగైన గ్రామ సభలకు ఇందిరమ్మ రాజ్యంలో పూర్వ వైభవం వచ్చిందన్నారు. గ్రామంలోని దళితులకు ఎస్సీ కార్పొరేషన్ పథకం కింద పాడిగేదేలు మంజూరు చేసేందుకు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ హామీ ఇవ్వడంతో మండల ప్రత్యేక అధికారి రామాచారిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి చొవతోనే ఇబ్రహీంపూర్ గ్రామం మోడల్ విలేజ్‌గా ఎంపికైనట్టు ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంల్లో మునిపల్లి తహసీల్దార్ ఆశజ్యోతి, ఎంపీడీఓ హరి నందన్ రావు,ఆయా శాఖల అధికారులు,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు రసూల్ పటేల్, మాజీ ఎంపీటీసీ పాండు, తదితరులు ఉన్నారు.

న్యాల్‌కల్ : మండల కేంద్రంలోని రైతువేదికలో మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథకాల లబ్ధిదారుల కు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి అందేలా చూడాలని మండల అధికారులకు సూచించారు. న్యాల్ కల్ గ్రామానికి 92 రేషన్ కార్డులు, 1050 రైతు భరోసా, 24 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 150 ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్టు తహసిల్దార్ భూపాల్, ఎంపీడీవో రాజశేఖర్ చెప్పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ జెడ్పీటీసీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అభిలాష్ వర్మ, ఏఎంసీ వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సామెల్, గౌసోద్దీన్, ముంగి శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

కోహీర్ : మండలంలోని రాజనేలిలో స్పెషల్ ఆఫీసర్ నర్సింగ్‌రావు, తహసీల్దార్ బాలశంకర్, ఎంపీడీవో భారతి, వ్యవసాయ అధికారి నవీన్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల పత్రాలను లబ్దిదారులకుఅందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రామలింగారెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందని.. కానీ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేసి.. ఏడాదిలోనే ఎంతో సంక్షేమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడుషౌకత్ అలీ, బిలాల్‌పూర్ సొసైటీ చైర్మెన్ మహ్మద్ రియాజ్ అహ్మద్, సింగల్ వెండోడు, జహీరాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు మహ్మద్, అర్షద్అలీ, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఏడాది లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న ఆసుపత్రి ప్రారంభోత్సవం
- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ-పటేల్పల్లి



మండల కేంద్రంలో చేపడుతున్న 30 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ఏడాదిలోపు పూర్తి చేయాలని.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 26న నూతన ఆసుపత్రి భవన ప్రారంభోత్సం ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ తెలిపారు మండల కేంద్రంలో కొనసాగుతున్న ఆస్పత్రి నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రి నిర్మాణం కొనసాగుతున్న క్రమంలోనే 108 అంబులెన్స్‌ను కూడా ఇచ్చినట్టు చెప్పారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు వైద్యం అందెందుకు కృషి చేస్తున్నమన్నారు. వట్పల్లిలో ఒక కిలోమీటర్ పొడవున సెంట్రల్ లైటింగ్‌తో పాటు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం కానున్నయన్నారు. అదేవిధంగా చిల్వేరా బంగ్లా నుంచి మెటల్‌కుంట వరకు రోడ్డు విస్తారించి తీరుతా మన్నారు.ఈ పనులన్ని వచ్చే ఏడాది కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్ఎస్ ఫంక్షన్ హాల్ నుంచి వట్పల్ ఎల్లమ్మ దేవాలయం వరకు సెంట్రల్ లైటింగు పనులను చేపట్టి నియోజకవర్గంలోనే ఒక మోడల్ రోడ్డుగా తయారు చేస్తామన్నారు. మండల కేంద్రంలో రేషన్ బియ్యం అమ్మకానికి పక్కా భవనం లేక.. అద్దెభవనంతో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని మంత్రి దృష్టికి డీలర్ తీసుకురావడంతో.. పక్కా భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని డిప్యూటీ తహసీల్దార్ షంబిరెడ్డికి మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ జోషి, ఆసుపత్రి నిర్మాణ కాంట్రాక్టర్, డిప్యూటీ తాసిల్దార్ షంబిరెడ్డి, ఉమ్మడి రేగోడు మండల మాజీ ఎంపీపీ పత్రి విట్టల్, వట్పల్లి మాజీ సర్పంచ్ సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియం మరింత అభివృద్ధి చేస్తా

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ
- ముగిసిన రాజనర్సింహ మెమెరియల్ క్రికెట్ టోర్నమెంట్
- విజేతలకు బహుమతులు అందజేత
- చిట్టి బాబుకు కేక్ తినిపించిన మంత్రి

నవతెలంగాణ-జోగిపేట





జోగిపేటలోని ఎన్టీఆర్ స్పోర్ట్స్ మైదానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి జోగిపేటలోని ఎన్టీఆర్ మైదానంలో 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన దివంగత మంత్రి సీ.రాజనర్సింహ మెమెరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగింపు సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ మైదానాన్ని క్రీడలకు అనుకూలంగా మార్చుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తానన్నారు. మైదానానికి చుట్టూ ప్రహరీ గోడ, చుట్టూ బట్టర్ ఫ్లై లైట్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటానన్నారు. తన తండ్రి రాజనర్సింహ పేరుతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన చిట్టిబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. క్రికెట్ పోటీలలో మొదటి స్థానంలో వచ్చిన అందోల్ టీంకు రూ.20వేల నగదు తో పాటు ట్రోఫీ, క్రీడాకారులకు మెడల్స్, ద్వితీయ స్థానంలో వచ్చిన జోగిపేట టీంకు రూ.10 వేల నగదుతో పాటు ట్రోఫీ మెడల్స్ క్రీడాకారులకు అందజేశారు. అనంతరం కౌన్సిలర్ చిట్టిబాబు జన్మదినం సందర్భంగా మంత్రి కేక్‌ను కట్‌చేయించి ఆయనకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ, మున్సిపల్ కార్యాలయం, ఆయా ప్రజాసంఘాల నాయకులు జన్మదినం సందర్భంగా కేకులు కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీవో పాండు, డిప్యూటీ తహశీల్దార్ మధుకర్‌రెడ్డి, కౌన్సిలర్ డాకూరి శంకర్, కో అప్షన్ సభ్యుడు అల్లె శ్రీకాంత్, సీఐ అనిల్‌కుమార్, ఎస్ఐలు పాండు, క్రాంతి, నిర్వహకులు హర్షద్, డి. రఘు, బిట్టు, జీషాన్, చోటు ఖాన్, కాలేద్, తదితరులు పాల్గొన్నారు.

బర్దిపూర్ లబ్ధిదారుల ఎంపికలో రసాభాస



నవతెలంగాణ-ఝరాసంగం

ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లబ్ధిదారుల కు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిధిలోని బర్దీపూర్ రైతువేదికలో ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన కొంతమంది లబ్ధిదారుల పేర్లు లిస్ట్‌లో లేకపోవడంతో గ్రామ స్తులు అధికారుల మధ్య కొద్ది సేపు వాగ్వాదం జరిగింది. అర్హులైన పేర్లు లిస్ట్ లో రాకుండా అనర్హుల పేర్లు ఉండడం ఎంత వరకు సమంజసమన్నారు. ట్రెయినీ కలెక్టర్ మనోజ్ లబ్ధిదారులకు అర్థమయ్యేలా సంక్షేమ పథకాల గురించి స్పష్టంగా వివరిం చడంతో లబ్ధిదారులు సద్దుమణిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపికపై ఏలాంటి అపోహ లు ఉండొద్దని, ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియగా కొన సా గుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు పథకాల వారిగా ఒక్కో పథకం నుండి ఐదు మంది చొప్పున సర్టిఫికె ట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతురావుపాటిల్, మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి,తహశీల్దార్ తిరుమలరావు, ఎంపీ డిఓ సుధాకర్, ఏవో వెంకటేష్, మాజీ ఎంపీపీ దేవిదాస్, సొసైటీ చైర్మన్ గౌసోదిన్, నాయకులు వేణుగోపాల్, శంకర్ పటేల్, నరేష్,శేఖర్‌పటేల్,సంగమేశ్వర్‌తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

నవతెలంగాణ-సదాశివపేట



అర్హులైన ప్రతీ ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించాలని.. లేనిపక్షంలో బీఆర్ఎస్ తరఫున ఉద్యమిస్తామని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. మండలం లోని ఎల్లారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన నాలుగు సంక్షేమ పథకాల పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని..పత్రాలను లబ్ధిదా రులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు. ఎకరం లోపు భూమి ఉన్న వారిని కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించి, వ్యవసాయ కూలీ లకు ఇచ్చే రూ.12 వేలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి రూ.15 వేలు ఇవ్వాల ని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీ లో జాబు కార్డు ఉన్న వారందరికీ వర్తించే విధంగా ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, తహసీల్దార్ సరస్వతి, ఎంపీ డీవో లక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, బిఆర్ఎస్ మండల అధ్యకుడు పెద్దగొల్ల ఆంజనేయులు మండల ఏఈ కోటేశ్వరరావు, ఏవో రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిరు, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలతోనే జ్ఞాన సముపార్జన

- అప్పనపల్లిలో లైబ్రరీ ప్రారంభం



నవతెలంగాణ-దుబ్బాక

చదవడం వల్లే మనిషిలో జ్ఞానం పెరుగుతుందని,ఆ జ్ఞానాన్ని పుస్తకాల ద్వారానే సముపార్జించ వచ్చని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధ్రువ మహారాజ్ స్పష్టం చేశారు. 76 వ రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం దుబ్బాక మండలం అప్పనపల్లిలోని మహారాజుల కాలనీలో మాదిగ జాగృతి సంఘం (ఎంజేఎస్) నాయకుల సహకారంతో లైబ్రరీ ని (జంబుద్వీప జ్ఞాన కేంద్రాన్ని) ధ్రువ మహారాజ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరేటి పర్శరాములు,సిద్దిపేట జిల్లా మాదిగ జాగృతిసంఘం కన్వీనర్ వేముల మల్లికార్జున్,వెంకట ప్రసన్న, భాస్కర్,రాజన్,ఫిరాజీ,అడ్వకేట్లు రమేష్,శ్రీనివాస్,గ్యార పర్శరాములు,గ్యార ప్రభాకర్, ఆరేటి మహిపాల్,ప్రభాకరన్ పలువురున్నారు.

జిల్లా ఉత్తమ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా గరీమా



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటనలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జనవరి 25 శనివారం న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన "జాతీయ ఓటర్ల దినోత్సవం" లో ఎన్నికల సమయంలో రాష్ట్ర అధికారులు వారి సేవలకు అవార్డులు ప్రదానం చేశారు. రాష్ట్రంలో ఉత్తమ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా ఐఏఎస్ గరీమా అగర్వాల్‌కి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ఆమె పని చేసినారు ప్రస్తుతము ఆమె సెలవులపై ఉన్నందున జిల్లాకు ఉత్తమ అవార్డు రావడం జిల్లా అధికారులు సంతోషంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని కోనాయపల్లి గ్రామానికి చెంది న దున్నపోతుల కనకరాజు మృతి చెందాడు విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ మిట్టపల్లి ఋషి వారి కుటుంబ సభ్యులకు రూ.9వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట దున్నపోతుల రాజు, పోచయ్య, మల్లయ్య, రవి ఐలయ్య, గూడెపు కర్ణాకర్, శివరాత్రి రాజు, ఉన్నారు

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

- కొండం సంపత్ రెడ్డి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం జనగామ గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడు కలు పురస్కరించుకొని, ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థిని, విద్యార్థులకు గ్రామవాసి కొండం సంపత్ రెడ్డి 300 గ్లాసులు, ప్లేట్లు ఆదివారం పంపిణీ చేశారు. అనంతరం ఆటల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీదేవి, రాధా కిషన్, రవీందర్, జనార్ధన్, పరమేశ్వర్, రమాదేవి, వెంకటదాస్, గ్రామస్తులు, సుధన్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

పదవి లేకున్నా ప్రజాసేవలోనే ఉంటాం

- కౌన్సిలర్ రజిత



నవతెలంగాణ-దుబ్బాక

పదవి కాలం ముగిసిం దని బాధపడేది లేదని, పదవిలో లేకున్నా.. ప్రజాసేవ లోనే ఉంటామని ఒకటో వార్డ్ కౌన్సిలర్ నిమ్మ రజిత గిరి స్పష్టం చేశారు. వార్డు అభివృద్ధి,ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన 1 వ వార్డు కౌన్సిలర్ నిమ్మ రజిత, డిప్యూటీ కలెక్టర్ ఎన్.వై.గిరి దంపతులు ఆదివారం దుబ్బాకలోని ఒకటో వార్డు బీసీ కాలనీలో ఆ వార్డు ప్రజలచే ఘన సన్మానం అందుకున్నారు. దుర్గేష్, ఎలేందర్, గోరిటాల పాండరీ,బాల్ నర్సయ్య రజియ, బాల లలిత పలువురున్నారు.

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న హరీష్ రావు



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దుద్దెడ స్వయంభు శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు ఆదివారం సాయం త్రం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, టిఆర్ఎస్ నాయకుడు వంటేరు ప్రతాపరెడ్డి తదితరులు ఉన్నారు.

క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలో బాలరాజు కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ మేరకు టోర్నీలో గెలుపొందిన టీమ్ సభ్యులకు ఎన్సాన్ పల్లి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి బహుమతులు అందజేశారు. గెలిచిన వంశీ లెవన్ టీంకు మొదటి బహుమతి గా రూ.8 వేలు, రెండవ బహుమతి గా చంబర్ టీం కురూ.5 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, తరిగొప్పుల స్వామి, శేరి ఆంజనేయులు, కొలిమి బిక్షపతి,బాబు, సంతోష్ రెడ్డి, రమేష్ సత్తయ్య ,ఎల్లం మరికొంత మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

జాలపల్లి పాఠశాలకు మైక్ సౌండ్ బాక్స్ అందజేత



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి ప్రాథమిక కొన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన వడ్డే యాదవ రెడ్డి, అనే వ్యక్తి 12వేలు విలువచేసే మైక్ సౌండ్ బాక్స్‌ను అందించడంతో మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్, పాఠశాల ఉపాధ్యాయులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాలపల్లి గ్రామంలోని పాఠశాలకు మైక్ సౌండ్ అందజేసిన వడ్డే యాదవ రెడ్డికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాగుల సంపత్, కో ఆప్షన్ సభ్యులు పాలపు సత్యనారాయణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామానికి చెందిన గౌర బోయిన బాలయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. నంగునూరు గ్రామ తాజా, మాజీ సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి 50 కిలోల బియ్యాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ వార్డ్ మెంబర్ దేవులపల్లి శోభ కనకయ్య, గౌరబోయిన బాల కనకయ్య, గౌరబోయిన సాంబయ్య, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ దంపతులకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డు కౌన్సిలర్ శ్యామల మల్లేష్ యాదవ్ దంపతులకు గ్రామ స్తులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు శ్యామల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ ముట్రాజ్ పల్లి ప్రజలు గెలిపించి మున్సిపాలిటీ పంపారని వారిని ఎప్పటికీ మరువలేమన్నారు. అభివృద్ధికి సహకరించిన కేసీఆర్, హరీష్ రావు, ప్రతాప్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు






నవతెలంగాణ-సిద్దిపేట

మహానుభావులు కలలుగన్న భారతావనిని నిర్మించ డానికి మనమందరం పునరాంకితమవుదామని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాలుకోట్ల పద్నాలుగు లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణి సద్వినియోగం చేసుకున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ని ప్రభుత్వం రూ.10 లక్షలకు పెంచిందని, జిల్లాలో 25వేల 468 మంది కి లబ్ధి జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం జిల్లాలో 2,30,483 మంది దరఖాస్తు చేసుకోగా, 100 శాతం సర్వే పూర్తి చేశామని అన్నారు. గృహ జ్యోతి ద్వారా ఒక లక్ష 96,860 కుటుం బాలు లబ్ది పొందుతున్నాయని అన్నారు. జిల్లాలో రుణమాఫీ కింద రైతులకు రూ 921.18 కోట్లు వారి ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. వరి, పత్తి, కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 65 ఎకరాలలో రూ.300 కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో మహిళా శక్తి పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. దొడ్డు, సన్న వడ్ల కొనుగోలుకు జిల్లాలో ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. టీఎస్ ఐపాస్ ద్వారా గత ఏప్రిల్ నుండి ఈ జనవరి వరకు 162 పరిశ్రమలు, రూ 1670 కోట్లు తో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, 7447 మందికి ఉద్యోగాలు లభించాయని అన్నారు. గంజాయి రైతు సమాజ నిర్మాణం కోసం, శాంతిభద్రతల పరిరక్షణకు సిద్దిపేట పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తున్నామని అన్నారు. అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధిలో నడపడానికి సహకరించాలని కోరారు. అనంతరం కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ బి. అనురాధ, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగ మూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా అధికా రులు, పలు శాఖల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పాల్గొని జాతీయ పతాకావిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు నేడు ప్రభుత్వం లాంచనంగా ప్రారంభించింది. అదేవిధంగా గతంలో సిద్దిపేట జిల్లాను అభివృద్ధి పథకంలో ఎలా ఉందో ఇప్పుడు కూడా అంకితభా వంతో పతి ఉద్యోగులు పనిచేయాలని తెలిపినా రు. పనిచేసి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను జిల్లా ప్రజలకు లాస్ట్ చివరి గ్రామాలైన జిల్లాలో పేద ప్రజలకు ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను అందేలా చూడాలన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్దూరు, దూల్మిట్ట మండలాల్లో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దారులు ఏజే రహీం, మధుసూదన్, మద్దూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రజిత, డాక్టర్ సుధీర్ రాజ్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విజయ్ కుమార్, సొసైటీ కార్యాలయంలో వైస్ చైర్మెన్ ఇర్రి రాజిరెడ్డి, పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ హరికృష్ణ, దూల్మిట్ట విద్యుత్ కార్యాలయంలో ఏఈ రాజు, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం బాబురావు, కాంగ్రెస్ కార్యాల యంలో అధ్యక్షుడు మేక మల్లేశం, బీఆర్ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడు మోకు ఉదయ్ కుమార్ రెడ్డిలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, కాంగ్రెస్ జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎఫ్ఎం షౌకత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి

వందేమాతరం..వందేమాతరం జాతీయ గీతం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థుల నినాదాలతో మారుమ్రోగింది. సంస్కృతములో బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ గీతం దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగిన ప్రజా ఉద్యమంలో భారతీయుల జాతీయతా భావాలను, రాజకీయ చైతన్యాన్ని ఇనుమడిం పజేసింది. ఆదివారం మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజాప్రతినిధులు,అధికారులు ఘనంగా నిర్వ హించారు.మండలంలోని అయా పాఠశాలల విద్యార్థులు గణతంత్ర దినోత్సవ ర్యాలీలో స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మహనీయుల వేషధారణలు ప్రత్యే కార్షణగా నిలిచాయి.తహసిల్, ఎంపీడీఓ,పోలీస్ స్టేషన్, ఆరోగ్య కేంద్రం, పశువైద్యాశాల,పంచాయతీ కార్యాలయాల్లో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీఓ అంజయ్య,ఎస్ఐ క్రిష్ణా రెడ్డి, వైద్యాధికారులు మాదురి,కృష్ణ తేజ్, ప్రత్యేకా ధికారులు,మార్కెట్ యార్డులో చైర్మెన్ పులి క్రిష్ణ,రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ముక్కీస రత్నాకర్ రెడ్డి,కొలిపాక రాజు, ప్రజా సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అయా పాఠశాలల బోధన సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు హజరయ్యారు.

నవతెలంగాణ-మర్కుక్

76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడివో ఆశోక్, తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు ఆరిఫా, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ దామోదర్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఎవో అనిల్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డా.దీపా, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మీ, గ్రామ పంచాయతీల వద్ద, ప్రత్యేక అధికారులు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఎగరవేశారు. జెండా పండుగ కార్యక్రమానికి మర్కుక్ అజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ మాజీ యెంబరి రామచంద్రం యాద వ్, మర్కుక్ మాజీ సర్పంచ్ భాస్కర్, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మర్కుక్ వద్ద ప్రదానోపాధ్యాయులు వెంకటేష్, యువజన సంఘాల నాయకులు, తదితరులున్నారు.

కేసీఆర్ హయాంలోనే మున్సిపల్ అభివృద్ధి

- ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

కేసీఆర్ హయాంలోనే దుబ్బాక మున్సిపల్ అన్ని విధాల అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వచ్చి ఏడాదవుతున్నా.. నిధులు మంజూరు చేయడం లేదని, పట్టణాలు,గ్రామాలు అభివృద్ధిలో కుంటుపడుతున్నాయని విమర్శించారు. ఆదివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ రెండో వార్డులో 15 వ ఫైనాన్స్ నిధులు రూ.3 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు,ప్రాథమిక పాఠశాలలో ఏఏపీసీ నిధులు రూ.6,68,137 తో నిర్మించనున్న కిచెన్ షెడ్ పనులకు, చెల్లాపూర్- రాజక్కపేట వెళ్లేదారిలో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన వెల్కమ్ ఆర్చ్ లను, అలాగే లచ్చపేటలోని 10వ వార్డులో వార్డు ఆఫీసు, గంగపుత్ర సంఘం, పట్టణ ప్రగతి, జనరల్ ఫండ్స్ రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న కూరగాయల మార్కెట్ షెడ్ల నిర్మాణ పనులను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, 2, 10 వార్డుల కౌన్సిలర్లు గోనెపల్లి దేవలక్ష్మి,కూరపాటి బంగారయ్య తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్, 11 వ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్,పీఏసీఎస్ చైర్మెన్ షేర్ల కైలాష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి,రొట్టె రాజమౌళి,మాజీ జెడ్పీటీసీ కడ్తాల రవీందర్ రెడ్డి,పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

30న మహాధర్నాను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈనెల 30న ఏర్పాటు చేసే మహాధర్నను విజయవంతం చేయాలని మద్దూరు మండల కేంద్రంలో అఖిలపక్షం నాయకులు వాల్ పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దూరు, దూల్మిట్ట, ఉమ్మడి మండలాల జేఏసీ ఇంచార్జ్ మలిపెద్ది మల్లేశం, అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని వారన్నారు. డివిజన్ చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టేది లేదని వారన్నారు. గతంలో ఈ ప్రాంతం నుండి ఎంపీగా గెలిచిన ఇప్పటి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం సహకరిస్తానని చెప్పి. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ అయ్యేందుకు సహకరించినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేర్యాల ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయాలని. లేని పక్షంలో రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా ఏర్పాటుచేసిన మహాధర్న చేసి జిల్లావ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేసేందుకు వెనుకడుగు వేసేది లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్ గౌడ్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఒగ్గురాజు, బీఆర్ఎస్ మద్దూరు దూల్మిట్ట మండలాధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండి షఫీ, పాల్గొన్నారు.

వెరిటాస్ సైనిక్ స్కూల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



నవతెలంగాణ-ములుగు

విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించడంలో ఎన్ సీసీ పాత్ర గొప్పదని తల్లిదండ్రులు తమ పిల్లలను దేశభక్తులుగా గొప్ప పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రోత్సహిం చాలని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఎన్‌సీసీ డైరెక్టరేట్ ఉప డైరెక్టర్ జనరల్ కర్నల్ సమీర్ శర్మ అన్నారు. ఆదివారం మండలంలోని వంటిమామిడి వెరి టాస్ సైనిక్ స్కూల్లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన ఎన్ సీసీ పేరెడ్ ను ఆయన స్వీకరించారు. వెరిటాస్ సైనిక్ స్కూల్ చైర్మెన్ మాజీ ఆర్మీ అధికారి డాక్టర్ బి. శేషారెడ్డి మాట్లాడుతూ, ఎందరో అమరుల త్యాగాలతో స్వాతంత్రం సిద్ధించిందని వాటి ఫలాలను అందరికీ అందే విధంగా కృషి జరగాలన్నారు . సమగ్రత సమానత్వం ఉన్నతమైన సమాజం కోసం భవిష్యత్ తరాలకు అధికా రులను నాయకులను అందించేందుకు వెరిటాస్ సైనిక్ స్కూ ల్ కృషి చేస్తుందన్నారు. దేశ భవిష్యత్తు కోసం ఐఏఎస్, ఐపీఎస్ ఆర్మీ తదితర ఉద్యోగాలలో అధికారులను అందిం చేందుకు వెరి టాస్ సైనిక్ స్కూల్ ఏర్పడిందన్నారు . ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ బి. సందీప్ రెడ్డి , వినోద్ బంగా, వైస్ ప్రిన్సిపాల్ మనీషా చౌదరి , ఎన్ సి సి ఇన్స్ట్రక్టర్ సుబేదార్ మేజర్, పీవీ రెడ్డి సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రు లు పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.

గజ్వేల్ ప్రజలకు స్వర్ణ యుగం చూపించిన కేసీఆర్

- ఏడాదైన 100 మీటర్ల రింగురోడ్ పూర్తి చెయ్యని కాంగ్రెస్
- మాజీమంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-గజ్వేల్

కేసీఆర్ గజ్వేల్ ప్రజలకు స్వర్ణ యుగం చూపించినట్లు మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఆదివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం పదవి కాలం ముగుస్తున్న నేపథ్యంలో అభినంద సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సీఎం అయిన తర్వాత గజ్వేల్ అభివృ ద్ధి చర్చ ఎల్లలు దాటిందని పేర్కొన్నారు. ఆరు లైన్ల రింగు రోడ్డు, రేడియల్ రోడ్లు, ఎడ్యుకేషన్ హబ్బు, అండర్ డ్రైనేజీ, మహతి ఆడిటోరియం, టూరిజం స్పాట్ గా పాండవుల చెరువు, అర్బన్, హెర్బల్ పార్కు తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కు ఉందన్నారు. ఏడాది కాలం గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ రింగ్ రోడ్డు మిగిలిన వంద మీటర్ల రోడ్డు కూడా పూర్తి చేయలేదన్నారు. మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీర్ తోపాటు కౌన్సిల్ సభ్యులు చిత్తశుద్ధితో సాధ్యమైనంతవరకు అభివృద్ధి వైపు ఐక్యమత్యంగా ముందుకు సాగుతూ అభివృద్ధి సాధించినట్లు చెప్పారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ రోజా శర్మ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి తమ పార్టీ విజయం వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. అంతకుముందు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రగతి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరు సుధాకర్ రెడ్డి, నాయకులు,తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గానికి హరీష్ రావు నాయకత్వంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.

హామీలన్నింటినీ కాంగ్రెస్ అమలు చేస్తోంది

- అభివృద్ధిలో దూసుకుపోతున్న అక్కన్నపేట
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య



నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ సర్కార్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే హామీలను అమలు చేస్తోందని కాంగ్రెస్ మండల అధ్యక్షు డు జంగపల్లి ఐలయ్య అన్నారు. ఆదివారం అక్కన్నపేట మండలంలోని కుందనవాన్ పల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రభుత్వ పథకాల అమలు కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగల్ విండో అధ్యక్షుడు బోలిశెట్టి శివయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజల చిరకాల ఆకాంక్షలు అయిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు అనుమతి పత్రాలు ఇవ్వడం పట్ల, 10 ఏళ్లుగా ఎదురు చూస్తున్న కల రేవంత్ రెడ్డి సర్కార్ వల్ల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల సంజీవరెడ్డి, లింగంపల్లి సారయ్య, కైలు నాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఐలయ్య జైపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్, తదితరులు, పాల్గొన్నారు.

గైనిక్ సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- 1000 డెలివరీ పూర్తి అయిన సందర్భంగా సురభిలో వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మహిళలు గైనిక్ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విషయాల పట్ల డాక్టర్ సలహా సూచనల మేరకు నడుచుకోవాలని సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మెన్ హరిందర్ రావు అన్నారు. మిట్టపల్లి సమీపంలోని సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 1000 డెలివరీలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం చైర్మెన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురభిలో ఉచిత డెలివరీ సౌకర్యాన్ని అందిస్తున్నామని నిరుపేదలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనుభవమైన మహిళ డాక్టర్లచే నాణ్యమైన చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పీడియాట్రిషన్ హెచ్ఓడి శివ రామాచారి, గైనకాలజిస్ట్ సుమలత, పీఆర్ఓ పరుశరాములు, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాలతో గ్రామ సభల నిర్వహణ సిగ్గు చేటు

నవతెలంగాణ-నంగునూరు

ప్రజాపాలన కంచెలు లేని పాలన అంటూ ప్రగాల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు పోలీసుల పహారాలో నిర్బంధాల నడుమ ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించడం సిగ్గు చేటుగా ఉందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ మార్కెట్ చైర్మెన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్యలు ఆరోపించారు. నంగునూరు మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. జనవరి 26 న నాలుగు పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి నేడు కేవలం మండలానికి ఒకే గ్రామా న్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పథకాలను అమలు చేయడం అనేది సరైన విధానం కాదని మండిపడ్డారు. సర్వేలు, వెరిఫికేషన్ లు అంటూ కాలయాపన చేసి ఇప్పుడు మార్చి 31 లోపు పథకాలను అమలు చేస్తామని దాటవేయడం విడ్డూరంగా ఉందన్నారు. హామీలను అమలు చేసేంత వరకు ప్రజల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ ఎల్లావేళాల పోరాడుతుందని చెప్పారు. ఈ సమావేశంలో సొసైటి చైర్మెన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, పురేందర్, మహేందర్ గౌడ్, ఉల్లి మల్లయ్య, బాల పోచయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.



కళ్యాణం..కమనీయం..

- కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం
- రథోత్సవంతో వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-కొండపాక

కళ్యాణం...కమనీయం శివపార్వతుల కళ్యాణం లోకానికి శుభకార్యం అంటూ శివ పంచాక్షరి మంత్రం మారుమోగుతుండగా ఆదిదేవుడు శ్రీ స్వయంభు దేవుడు పార్వతీ దేవి పరిణయమాడారు. ఆదివారం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో కొలువైన పురాతన ప్రాశస్త్యం కలిగిన శైవ క్షేత్రము శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు ఉదయం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను స్థానిక హనుమాన్ దేవాలయం నుండి మేళ తాళాలు, కోలాటం నృత్యాలతో ఎదుర్కోలుగా కళ్యాణ వేదికకు తీసుకొని వచ్చి కళ్యాణ క్రతువును నిర్వహించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజా-రాధా కిషన్ శర్మ ఆలయంలో స్వయంభు దేవున్ని దర్శించుకొని పాల్గొని స్వామివారి ఎదుర్కోలు సేవలో పాల్గొన్నారు. కాగా రాత్రి రథోత్సవంగ్రామంలోని వీధుల గుండా కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కు చెందిన దాతలు ఉప్పల రాధ, పద్మ, శ్రీనివాస్ ఆలయ ట్రస్టు అధ్యక్షులు మంచాల శ్రీనివాస్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్లుపల్లిలో జాతీయ జెండాకు అవమానం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మల్లుపల్లిలో జెండా పతాక ఆవిష్కరణలో కార్యక్రమంలో అవమానం జరిగింది. గణతంత్ర దినోత్సవంన మహనీయులను స్మరించుకునే వేళ ఉపాధ్యాయుడైయుండి విలువలు లేకుండా ప్రవర్తించడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు మానవీయ విలువలతో పాటు మహనీయుల ఆశయ సాధనలో నేటి తరము నడుచుకునే సందర్భాన్ని తెలియజేసే స్థానంలో ఉండి, ఆ చిరస్మరణీయులైన వారిని గౌరవించుకునే సందర్భంలో అవమానపరిచే విధంగా వ్యవహరించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మల్లుపల్లి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న చంద్రశేఖర్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు గ్రంథాలయ భవనం ఎదురుగా జాతీయ జెండాను ఆవిష్కరించే క్రమంలో బూట్లు ధరించి అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాల ఎదుట కొబ్బరికాయ కొట్టాడు. దీంతో అక్కడ ఉన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు,పాఠకులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.

సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు

-తొగుట ఎస్ఐ రవి కాంత్ రావు



నవతెలంగాణ-తొగుట

సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసి ప్రమాదాలకు గురి కావద్దని తొగుట ఎస్ఐ రవి కాంత్ రావు సూచించారు. ఆదివారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో ఆటో డ్రైవర్లకు, యువకులకు, గ్రామ ప్రజలకు వాహనదారు లకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపవద్దన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్, కారులో ప్రయాణిస్తున్న ప్రతి ఒక్కరు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్క రు వాహనానికి సంబంధించిన డాక్యు మెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండా లని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మండల కేంద్రం లోని జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల మౌలిక అవసరాల దృష్ట్యా గ్రామనికి చెందిన స్వాములపల్లి కనకచారి రూ.25వేలు ఆర్థిక సాయాన్ని మండల విద్యాధికారి రమేష్‌కు అందజేశారు. కనకచారికి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని జాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సావాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు. యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షుడు చెట్యూరి కమలాకర్ యాదవ్, అందించిన బహుమతులను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మాజీ జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల నరేష్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల కేంద్రానికి చెందిన కన్నారం జంపయ్య (45) చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దృష్టికి బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి ఆకుబత్తిని రాము, కొండిల్ల రాజు తీసుకెళ్లారు. స్పందించిన హరీశ్ రావు తక్షణ సాయం కోసం రూ.5 వేలను పంపించారు. బీఆర్ఎస్ పార్టీ యువజన, ముదిరాజ్ సంఘం సభ్యుల సమక్షంలో వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ సంఘం నాయకులు గౌరవ బోయిన కనకయ్య, అప్పిసు కనకయ్య, గౌరబోయిన పోచయ్య, బీమరి కనకరాజు, కొండిల్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం ఖానాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో వంటేరు రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సాయంతో రూ.20వేల విలువ చేసే విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముకుందం మాట్లాడుతూ దాతల సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల జైపాల్ రెడ్డి, రంగారెడ్డి,రాజయ్య, బాల్ద మల్లేశం, కాయిత కృష్ణమూర్తి, గుండేళ్లి యాదయ్య, పెంబర్తి అనిల్ యాదవ్, గుండేళ్ళి శ్రీకాంత్, నవీన్ యాదవ్, సందీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదేండ్లుగా వార్డు అభివృద్ధికి కృషి

-కౌన్సిలర్ శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

గత ఐదు ఏండ్లుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం వార్డులో రూ.20 లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్లకు ఆయన భూమి పూజ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో అభివృద్ధి జరిగిందని ఆయన చెప్పారు.కేసీఆర్, హరీష్ రావు కృషితో వార్డు అభివృద్ధి చెందిందని రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యన ఉంటానని అన్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపించి మున్సిపాలిటీ పంపిన తన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

జుబేర్ పాషా జన్మదిన వేడుకల్లో బీఆర్ఎస్

నవతెలంగాణ-ములుగు



రాష్ట్ర యువ నాయకులు ఏటు జెడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జుబేర్ పాషా జన్మదిన సందర్భంగా ఆదివారం మండల బీఆర్ఎస్ నాయకులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఈ సమావేశంలో ఆదాసు రవి,నల్ల భూజేందర్,గంగటి మహేష్,బైలాంపురం రవి,ఉద్దామారి వెంకటేష్,లక్ష్మీపురం మహేష్ బైండ్ల రమేష్,బొడ్డు మహేష్,బక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పీడిత వర్గాల ఆశాజ్యోతి సత్యనారాయణ

నవతెలంగాణ-గజ్వేల్



పీడిత వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్సీ ఆర్. సత్యనారాయణ అని గజ్వేల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఎన్నెల్లి సురేందర్, ప్రధాన కార్యదర్శి మధుసూ దన్ రెడ్డి అన్నారు. ఆర్. సత్యనారాయణ మృతి పట్ల గజ్వేల్ ప్రెస్ క్లబ్‌లో, అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరాలను పీడితులకు ఆయుధాలుగా మలిచారని, జర్నలిజం అంటే సామాజిక బాధ్యత అంటూ నిరూపించారన్నారు. వారితో సీనియర్ జర్నలిస్టులు సత్యనారాయణరావు, నాయిని యాదగిరి, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు బాల్ నర్సయ్య తదితరులున్నారు.

స్వతంత్ర సమరయోధుల వేషాల్లో చిన్నారులు

నవతెలంగాణ-మిరుదొడ్డి



స్వతంత్ర సమరయోధుల చిన్నారులు వేషాలు వేసి అల్లరించారు. భారత స్వతంత్రం కోసం ఎంతగానో పోరాటం చేసిన మహనీయుల గుర్తు చేయడానికి చిన్నారులు వేషాలు వేసి అందరిని గుర్తు చేశారు. చదువుల తల్లి సావిత్రిబాయి పూలే మహాత్మా గాంధీ నెహ్రూ అల్లూరి సీతారామరాజు తోపాటు అనేక రకాల మహనీయులను చిన్నారులు వేషాలతో గుర్తు చేశారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనయులను చిన్నారులు గుర్తు చేశారు. అనంతరం గ్రామాల్లో విధుల తిరుగుతూ త్రివర్ణ జెండాను ఎగరవేశారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన అధికారులు

- పలు మండలాల్లో 4 పథకాలు ప్రారంభం





















నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామెడీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు దూల్మిట్ట మండలాల్లోని ధర్మారం, కూటిగల్, గ్రామాల్లో ఆహార భద్రత, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని ఆయన అన్నారు. ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు ఏజే రహీం, మధుసూదన్, ఎంపీడీవో రామ్మోహన్, ఏవో రామకృష్ణ, ఈసీ పరశురాం, కాంగ్రెస్ జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మేక మల్లేశం, పాల్గొన్నారు.

కొండపాక : పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. కొండపాక మండలం దమ్మక్కపల్లిలో ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రొసీడింగులు అందజేశారు. దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల ముందుకు వచ్చిందన్నారు. ప్రజా పాలనలో నాలుగు పథకాలయిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగరాజు తహసిల్దార్ దిలీప్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు గ్రామ స్పెషల్ ఆఫీసర్ వ్యవసాయ శాఖ అధికారి శివరామకృష్ణ, పాల్గొన్నారు.

దుబ్బాక: రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాల్లో భాగంగా ఆదివారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకుఅర్హులైన లబ్ధిదారులకు పీఏసీఎస్ జిల్లా అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు,దుబ్బాకపీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్ తో కలిసి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీ.చంద్రశేఖర్,మండల వ్యవసాయ అధికారి సత్యాన్వేష్, ఎంపీఓ నరేందర్ రెడ్డి,పంచాయితీ సెక్రటరీ రఘురామకృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.

సిద్దిపేటరూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అర్హులైన వారికి నాలుగు పథకాల ప్రొసీడింగ్ ను అందజేశారు. నారాయణరావుపేట మండల పరిధిలోని మాటేండ్ల గ్రామంలో లబ్ధిదారులకు పథకాల ప్రెసిడెంట్ కాపీని అందజేశారు. అనర్హులకు ఎంపిక చేశారని తమ పేర్లు రాలేదని అధికారులతో ప్రజలు వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలను మంజూరు చేస్తుందని అర్హులై ఉండి లిస్టులో పేరు రాని వాళ్ళు మళ్లీ అప్లై చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో మురళీధర్ శర్మ శ్రీరాములు , మండల వ్యవసాయ అధికారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వర్గల్: మండలంలోని అంబర్ పేట్ గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందజేసామని ఎంపీడీఓ లక్ష్మీ అన్నారు. ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హమీద్, తహసీల్దార్ బాలరాజు, ఎంపీఓ ఖలీల్ అహ్మద్, వ్యవసాయ అధికారిణి శేష శయన, గ్రామ ప్రత్యేక అధికారిణి సునీత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిద్దిపేటఅర్బన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలపై పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలం ఎలుపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ ఏ డి వై పద్మ, తహసీల్దార్ సలీం మియా పాల్గొని గ్రామస్తులకు ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం కార్యక్రమం ప్రారంభం కాగానే నాలుగు పథకాలపై గ్రామంలో వచ్చిన అర్హుల లిస్టును ప్రకటించారు. ప్రతి పథకంలో అర్హులు అనర్హుల లిస్టును గ్రామస్తులకు చదివి వినిపించారు. ఇందులో పేర్లు రాకుండా ఉన్న గ్రామస్తులు అభ్యంతరాలు తెలుపుతూ కారణాలు చెప్పాలని పట్టుబట్టగా దానికి సంబంధించి ఎందుకు రాలేదు కారణాలను వివరించారు. లిస్టులో పేరు రాకుండా అర్హత కలిగిన వ్యక్తులు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వారి పేరు అనివార్య కారణాల వలన లిస్టులో రాకపోతే పున్హ పరిశీలించి నిజంగా అర్హులని తేలితే పథకాలను అందేలా ప్రభుత్వం కు ప్రజల తరపున రెఫర్ చేస్తామని అన్నారు. అనంతరం అర్హులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేసి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మార్టిన్ లూథర్, ఎంపీఓ వేణుగోపాల్, వ్యవసాయ శాఖ మండల అధికారి శ్రీనాథ్, డిప్యూటీ తహసిల్దార్ ఉదయశ్రీ, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, మండల కార్యాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

గజ్వేల్ రూరల్: ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. ఆదివారం గజ్వేల్ మండలం గిరిపల్లిలో నాలుగు సంక్షేమ పథకాల ప్రొసీడింగ్ లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో 4పథకాల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లను అందజేశమన్నారు. ఉదయం సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా నాలుగు పథకాలను అమల్లోకి తీసుకువచ్చారన్నారు. లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసాల ప్రొసీడింగ్ లను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలోస్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

నంగునూరు : అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా పంచాయతీ, మండల ప్రత్యేకాధికారి దేవకీదేవి అన్నారు. ఆదివారం నంగునూరు మండలంలో ఎంపికైన నాగరాజు పల్లి గ్రామంలో లబ్ధిదారులకు నాలుగు పథకాలకు సంబంధించిన అర్హత పత్రాలను అందజేశారు. రైతు భరోసా 363, రేషన్ కార్డులు 58,ఆడింగ్ రేషన్ కార్డులు 37, ఇందిరమ్మ ఇళ్లు 184, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 16, మొత్తం 658 మందిని ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిద్దిపేట ఇంచార్జి పూజల హరికృష్ణ,సొసైటి చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మప్ప, తహశీల్దార్ బి.సరిత, సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని హుస్నాబాద్ పశు సంవర్ధక శాఖ ఏడి, మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి గ్రామంలో సీఎం ఆదివారం ప్రారంభించిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు మంజూరు పత్రాలను గ్రామ సభలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన 134 మందికి ఇందిరమ్మ ఇండ్లు,106 రేషన్ కార్డులు, 44 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,762 మంది రైతులకు రైతు భరోసా మంజూరు అయ్యాయన్నారు. అర్హులై ఎవరైనా రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏఓ నాగరాజు, ఏపీవో పద్మ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,తదితరులు పాల్గొన్నారు.

రాయపోల్ : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామని సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాయపోల్ మండలం రామారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులకు పథకాలు అందకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా కింద సోమవారం ప్రభుత్వం బ్యాంకులలో డబ్బులు జమ చేస్తుందన్నారు. కొత్తగా రేషన్ కార్డులు వచ్చిన వారికి ఫిబ్రవరి నెల నుంచి రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు పథకాల మంజూరు పత్రాలు అందజేసిన తర్వాత గ్రామంలోని కొందరు నిరుపేద ప్రజలకు న్యాయం జరగలేదని, పథకాల లబ్ధిదారుల ఎంపిక దరఖాస్తులు నిరుపేద పేర్లు లేకపోవడంతో కొందరు గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. తమకు కూడా పథకాలను అందజేయాలని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, తహసిల్దార్ దివ్య, ఎంపీడీవో బాలయ్య, ఏవో నరేష్, ఎంపీఓ శ్రీనివాస్, ఏపిఓ రాములు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల జ్యోతిని బీవీ రాఘవులుకు అందజేసిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ

- కార్మికుల కరషకులు పేద వర్గాల హక్కుల సాధక కోసం కేంద్రంతో కొట్లాగే పార్టీ సీపీఐ(ఎం)
- రాజ్యాంగాన్నా మార్చే కుట్ర చేస్తున్న మోదీ సర్కార్
- కార్మిలకులకు కనీస వేతనం అమలు చేయాలి
- సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్,బీవీ రాఘవులు
- దేశంలో సీపీఐఎం ఎక్కటే కార్మికవర్గ పానర్టీ: సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభులు ఎస్ వీరయ్య
- సంగారెడ్డిలో సీపీఐఎం నేతల భారీ ర్యాలీ
- ఎర్ర జెండాలతో ఎరుపెక్కి పట్టణం , రాష్ట్ర 4వ మహాసభలకు తరలివచ్చిన సీపీఐఎం నాయకులు, కార్మికులు
- ఇంక్విలాబ్ జిందాబాద్... సీపీఐఎం జిందాబాద్ అంటూ..







నవతెలంగాణ-మద్దూరు

సంగారెడ్డి పట్టణంలో సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహసభలు అట్టహాసంగా జరిగాయి. ముందుగా సీపీఎం పార్టీ ఆధర్యలంలో సంగారెడ్డి ఐబీ నుంచి సంగారెడ్డా చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర నాయకులు పాల్గొని ఇంక్విలాబ్ జిందాబాద్..సీపీఐ(ఎం) జిందాబాద్ అంటూ..నినాదాలు చేశారు.అనంతరం సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగా సభలో సీపీఐ(ఎం)ఓ ముఖ్య నేతలు ప్రసంగించారు. పేదలు, కార్మికులు కర్షకుల హక్కులసాధన కోసం కేంద్ర ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలబడి కొట్లాడేది ఎర్రజెండానే అన్నారు. నాయకులు మాట్లాడే ముందు మహాసభ బహిరంగ సభ సందర్భంగా దూల్మిట్ట, మండలంలోని బైరాన్ పల్లి, గ్రామంలో ఈనెల 24న అమరవీరుల బురుజు వద్ద సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, అధ్యక్షతన జరిగిన అమరవీరుల జ్యోతి యాత్రను సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, ప్రారంభించారు. సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభ బహిరంగ సభకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవి నాయకత్వంలో చేర్యాల, కొమురవెల్లి, గజ్వేల్, తూప్రాన్, నర్సాపూర్, గ్రామాల మీదుగా భారీ ప్రదర్శనలతో అమరవీరుల జ్యోతిని తీసుకువెళ్లారు. ఈనెల 25న జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహాసభ బహిరంగ సభలో సీపీఐ(ఎం) పొలిటి బ్యూరో సభ్యులు బీవీ రాఘవులుకు అమరవీరుల జ్యోతిని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, ఆలేటి యాదగిరి, తాడూరి రవీందర్, బండ కింది అరుణ్ కుమార్, అత్తిని శారద, దాసరి ప్రశాంత్, లు అందజేశారు.

రాయపోల్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల పుస్తకావిష్కరణ

నవతెలంగాణ- రాయపోల్



రాయపోల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభమై 60 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు పూర్వ విద్యార్థుల పుస్తకావిష్కరణ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ ర్సన్, పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థుల పుస్తకం రూపొందించడం జరుగుతుందని, ఈ పుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశం 60 ఏండ్లల్లో పాఠశాలలో చదువుకొని వివిధ రంగాలలో ఉన్నత స్థాయికి చేరిన వారి వివరాలు, పాఠశాల అభివృద్ధి కోసం సహకారం అందించే పూర్వ విద్యార్థుల సమాచారం సేకరించడం కోసం రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో చదివిన చాలా మంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులుగా ఎదిగారని వారి అనుభవాలు సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లావణ్య, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, పూర్వ విద్యార్థులు అంజిరెడ్డి,రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నాగ వెంకట్ రెడ్డి, పుట్ట రాజు, శ్రీనివాస్, కనకస్వామి, శ్రీనివాస్, నర్సింలు, కుమారస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతమైన ఆహారం అందించాలి

నవతెలంగాణ-గజ్వేల్



పట్టణ ప్రజలకు నాణ్యత గల ఆహారంను అందించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డులో పోలీస్ స్టేషన్ సమీపంలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి గ్రూపు మంచి నిర్ణయం తీసుకుందనిచెప్పారు. మహిళా గ్రూపులు స్వయం ఉపాధి పొందడం శుభదినం అన్నారు. అయితే నాణ్యత గల ఫుడ్డును అందించాలని కోరారు. క్యాంటీన్ విజయవంతంగా కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, వైస్ చైర్మెన్ జాకీర్, కమిషనర్ గోల్కొండ నరసయ్య, వార్డు కౌన్సిల్ సభ్యులు లక్ష్మీ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణ మాదిగకు 'పద్మశ్రీ' పట్ల సంబరాలు

నవతెలంగాణ-గజ్వేల్

మంద కృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా గజ్వేల్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించుకున్నారు.ఆయనకు పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ కేంద్రం లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ,ఎమ్మార్పీఎస్ గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగరి రమేష్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బాని ఆంజనేయులు మాదిగ ల ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఎస్ పి రాష్ట్ర నాయకుడు మైస రాములు మాదిగ, హాజరై మాట్లాడుతూ 30 ఏళ్లుగా మాదిగ మాదిగ ఉప కులాల హక్కుల కోసం పోరాడుతూనే సమాజంలో ఉన్న అన్ని వర్గాల కోసం పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మని మహేష్,వివిధ మండల కమిటీ అధ్యక్షుడులు తదితరులు పాల్గొన్నారు.



త్యాగధనుల పోరాట ఫలితమే స్వతంత్ర భారతం

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితంగానే స్వాతంత్ర భారతం ఏర్పడిందని, దేశంకోసం అమరులైన వారిని స్మరిస్తూ.. వారి అడుగుజాడల్లో నడుద్దామ ని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం దుబ్బాకలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ,గాంధీ విగ్రహం వద్ద ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే మున్సి పల్, ఎంపీడీవో, ఎంఈఓ, ఐసీడీఎస్, ఐఓసీ,వంద పడకల ఆసుపత్రి,చేనేత సహకార సంఘ కార్యాలయాల వద్ద జరిగి న రిపబ్లిక్ డే వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట రా ష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంక టయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..



రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం దుబ్బాకలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డితో కలిసి మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-మనోహరాబాద్



గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని నాయకులు మన్నె కళ్యాణ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కొనాయపల్లి పిటి గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఐదు లక్షల రూపాయల సిసి రోడ్డు మంజూరు అయింది. గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు మన్నే కళ్యాణ్ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి సహకారంతో గ్రామంలో నూతన సిసి రోడ్ ని ప్రారంభానికి భూమి పూజ చేశారు. అలాగే గ్రామానికి చెందిన రావణకోల్ రామచందర్ ఆరోగ్య స్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకున్న మన్య కళ్యాణ్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చొరవతో మంజూరైన 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును రామ్ చందర్ భార్య రేణుకకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గం సతీష్ గౌడ్, బక్క సుధాకర్ యాదగిరి, భానుచందర్, విశాల్, మన్నే శ్రీనివాస్, మన్నే నరేష్, తూమ్ మురళి, తూమ్ నరేష్‌పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

నవతెలంగాణ-శివ్వంపేట



గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తప్పకుండా అందజేస్తామని మండల ప్రత్యేకాధికారి ప్రతాప్ సింగ్ అన్నారు. ప్రజాపాలన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం మండలంలోని శబాష్ పల్లి గ్రామంలో నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మెన్ వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన తహసీల్దార్ కమలాద్రి, ఎంపీడీఓ నాగేశ్వర్‌లతో కలిసి ఆదివారం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా లబ్దిదారులకు ప్రొసిడింగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మెన్ వేణుగోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు లక్ష్మీకాంతారావు, చింతల కరుణాకర్ రెడ్డి, పులిమామిడి నవీన్ గుప్త, గోమారం మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ప్రొసీడింగ్ పత్రాలు

నవతెలంగాణ-నిజాంపేట



మండలంలోని నందగోకుల్ గ్రామంలో ప్రజా సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ప్రత్యేక అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ అర్హత ఉండి లబ్ది పొందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సచ్చజెప్పారు. అనంతరం నాలుగు పథకాలకు అర్హత కలిగిన వారి పేర్లను వినిపిస్తూ వారికి ప్రొసీడింగ్ పత్రాలను కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఎంపీడీవో రాజిరెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శిలు, ఏఈఓ, లు, బాల్ రెడ్డి, భూపతి రెడ్డి ,అందే స్వామి, బాలరాజు, స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే ఆరోగ్యశ్రీ పథకం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



ఎస్సీల ఏ,బి,సి,డిల వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తూ మాదిగ జాతిని ముందుండి నడిపించిన ఘనత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు దక్కుతుందని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాదిగ లెక్చరర్స్ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీపతి సురేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఉద్యమ ఫలితమే అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ప్రసాద్, జర్నలిస్ట్ సాయిలు, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మస్కూర్ కిరణ్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ప్రతాప్, రాజు, భాను, బాబు, దయాకర్, కార్తిక్ పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేషన్ ప్రదర్శనలో విద్యార్థి యశ్వంత్

నవతెలంగాణ -పాపన్నపేట



తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వారు నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ ప్రదర్శనలో నాగ్సాన్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి పోలబోయిన యశ్వంత్ పాల్గొన్నారు. "పాఠశాలలో వృధా నీటితో ఆటోమెటిక్ గా యూరినల్స్ క్లీనింగ్" రాష్ట్ర స్థాయిలో ఎంపిక కాబడి 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో నాగ్సాన్ పల్లి పంచాయతీ కార్యదర్శి దుర్గాభవాని చేతుల మీదుగా విలేజ్ ఇన్నోవేటర్ అవార్డ్‌ని అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంకిషన్, గైడ్ టీచర్ అశోక్ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి,గ్రామ పెద్దలు నర్సింలు,పార్శ నర్సింలు, మహిపాల్ రెడ్డి, ఇంద్రశేనా రెడ్డి, అంతు శ్రీనివాస్ మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రారంభం

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల పరిధి ధర్మారం గ్రామంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ పథకాలకు ఆదివారం కలిసి శ్రీకారం చుట్టారు. వివిధ రకాల పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు బాండ్లను అందజేసి మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపిక ఇంతటితో ఆగేది లేదని ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులైన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎవరు అధైర్య పడద్దన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, బి ఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు మల్లేశం చారి అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పోలీసుల జోక్యంతో సమస్య పరిష్కారం

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని గూడూరు గ్రామంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న తీవ్రమైన సమస్య పోలీసుల జోక్యంతో పరిష్కారమైనది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గూడూరు గ్రామానికి చెందిన కటికే బంగి గత కొంతకాలంగా శివ్వంపేటలో నివాసముంటూ అనారోగ్యంతో మరణించాడు. బంగి అంతిమ సంస్కారాలను గూడూరు ఒక వర్గానికి చెందిన ప్రార్థన స్థలం పక్కన గల అదేవర్గానికి చెందిన స్మశానవాటికలో నిర్వహించేందుకు ఆ వర్గం వారు ఏర్పాట్లు చేస్తుండగా అందుకు గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. ఇక్కడి జనవాసాల మధ్య స్మశానవాటిక ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని, గతంలోనే ఒక మహిళ చనిపోగా ఇక్కడే ఖననం చేయొద్దని తెలిపితే, ఇక నుంచి ఇక్కడ ఎవ్వరిని పెట్టమని గ్రామ శివారులో గల వేరొక ప్రాంతంలో నిర్వహించుకుంటామని ఒప్పందం జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, ఎస్ఐ మధుకర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని ఇరువర్గాలతో చర్చించి స్థల పరిశీలన చేసి, సంబంధించిన పత్రాలను పరిశీలించి, భూమిని కొలతలు వేసి స్థలం వివాదాన్ని పరిష్కారం చేశారు. అనంతరం బంగి అంతిమ సంస్కారాలను నిర్వహించారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్క బాధితుడికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుల అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 25 మంది పోలీస్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం లో సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్ర బోస్‌తో పాటు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



నవతెలంగాణ- కౌడిపల్లి

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కౌడిపల్లి మండలంలోని రాయిలపూర్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల క్రితం విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలకు రాయిలపూర్ మాజీ సర్పంచ్ కుర్మశేకులు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ లు సహకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాయిల పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లవీన జ్యోతి, మాజీ ఉపసర్పంచ్ సంజీవ్, సంతోష్,నర్సింలు, రాజేశ్వరరావు, వెంకటేష్, యువకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌డీఓ కార్యాలయంలో జెండావిష్కరణ

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఓ ఎం.జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్,తహశీల్దార్ ఎస్. విజయలక్ష్మి డిప్యూటీ తహశీల్దార్ ఎం.ప్రభుదాస్, డిటి ఎస్.శ్రీకాంత్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్, సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించాలి

- కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు సమర్ధవంతంగా కృషి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. ఆదివారం మెదక్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ఏఎస్పీ మహేందర్ వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతిపై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థలకు కలెక్టర్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ ఉదయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ నగేష్ కలిసి ప్రశంస పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలు శాఖల శకటాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యాలు పాటలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారికి కూడా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తోందని, పప్రభుత్వ పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మండలంలోని బాలానగర్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, హౌసింగ్ పీడీ మాణిక్యం, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లకు అభినందన సభ

నవతెలంగాణ-మెదక్



మున్సిపల్ కౌన్సిలర్ లకు పదవి కాలం ముగియడంతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారిని సత్కరించారు. మెదక్, రామాయంపేట,నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లను పూల మాలలు,శాలువాలు మెమంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ గత పదేళ్లలో కెసిఆర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. పదేళ్లలో కౌన్సిలర్లు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, తాజా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం.లావణ్య రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు జగపతి కృష్ణారెడ్డి, రామాయంపేట, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లు పల్లె. జితేందర్ గౌడ్ పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనం నిర్మించాలని గ్రామస్థుల ఆందోళన

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని లింగోజీగూడ గ్రామంలో ఎన్నో ఏండ్లుగా నిర్మాణానికి నోచుకోని అంగన్వాడీ భవనాన్ని త్వరగా నిర్మించాలని గ్రామస్తులు ఆదివారం ఆందోళన చేపట్టారు. ఐసీడీస్ నిధులు రూ.6.50 లక్షలతో అంగన్వాడీ భవనం నిర్మాణానికి గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో 2013 మార్చి నెలలో విడుదల కాగా, అప్పటి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కాంట్రాక్ట్ పనులు దక్కించుకున్న గుత్తేదారు పిల్లర్ల వరకే పనులు చేసి, అర్ధాంతరంగా మిగతా పనులు నిలిపివేయడంతో భవన నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా తయారైందని గ్రామస్తులు మండిపడ్డారు. అంగన్వాడీ కేంద్రానికి పక్కా భవనం లేక పోవడంతో అద్దె భవనాలలో చిన్నారులు, అంగన్వాడీ టీచర్ తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు అధికారుల దృష్టికి అంగన్వాడీ భవన నిర్మాణం గురించి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి లింగోజీగూడ అంగన్వాడీ భవనం నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోచమ్మ లక్ష్మణ్, డాక్టర్ సుదర్శన్, సురేందర్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, నరేందర్, నాగరాజు, రాజు, అరవింద్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రానికి మాజీ జెడ్పీటీసీ సహకారం

నవతెలంగాణ-శివ్వంపేట



మండల్లో ఉసిరికపల్లి అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల సౌకర్యార్థం జిల్లా పరిషత్ ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంతంగా రూ.10 వేలతో ఆటవస్తువులు, కుర్చీలు, స్టాండ్స్, చార్టులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ అంగన్వాడీ చిన్నారులకు అన్నిరకాల సౌకర్యాలను కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యంతోనే సహకారం అందించడం జరిగినదని ఆయన అన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా అంగన్వాడీ కేంద్రం విద్యార్థులకు సహాయం అందించిన ఆయనకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు సీనియర్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, నీరుడి కృష్ణ, శ్యామ్ సుందర్, జయంత్ కుమార్, ప్రవీణ్, సాధుల ప్రసాద్, ప్రశాంత్, భానుచారి, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ మృతి

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సంతాపం

నవతెలంగాణ-పటాన్‌చెరు



శాసనమండలి మాజీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు తెలంగాణ ఉద్యమకారుడు ఆర్. సత్యనారాయణ అకాల మరణం పట్ల పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాత్రికేయుడుగా తన రచనలతో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజల పక్షాన పోరాడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసిన సత్యనారాయణ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నీలం మధు ముదిరాజ్ సంతాపం



నవ తెలంగాణ-పటాన్ చెరు

మాజీ శాసనమండలి సభ్యులు, సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆర్ సత్యనారాయణ అనారోగ్యం కారణంతో మృతిచెందడం పట్ల నీలం మధు ముదిరాజ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆదివారం సంగారెడ్డిలోని నివాసంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి సంతాపం

నవతెలంగాణ-మెదక్



మాజీ ఎమ్మెల్సీ సత్య నారాయణ మృతి బాధాకరమని మెదక్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సంగారెడ్డికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్నిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని కోరుకున్నారు. పద్మాదేవేందర్ రెడ్డి వెంట మాజీ జెడ్పి ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్య రెడ్డి, శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

నవతెలంగాణ-చేగుంట



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జైత్రం తండాలో అర్హులైన లబ్ధిదారులకు ఆదివారం ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంజూరు పత్రాలను తహశీల్దార్ నారాయణ, ఎంపీడీవో చెన్నారెడ్డిలు అందజేశారు. రైతు భరోసా (335),ఇందిరమ్మ ఆత్మీయ భరోసా (3), కొత్త రేషన్ కార్డు లు (81) రేషన్ కార్డులో చేర్పులు(89),ఇందిరమ్మ ఇండ్లు(113) మంది లబ్దిదారులకు మంజూరి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రములో మండల ప్రత్యేక అధికారి హైమావతి, ఎంపీడీఓ చిన్నరెడ్డి, తహశీల్దార్ నారాయణ, చైతన్య రెడ్డి ఎంపీవో ప్రశాంత్, ఏపీవో శ్వేతా, ఎం ఏ ఓ హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఎల్లం , పిఏసిఎస్ చైర్మన్ లు మేకల పరమేష్, బాగులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి

నవతెలంగాణ-మనోహరాబాద్.



ప్రజల ఆరోగ్య రక్షణ కోసం పారిశుద్ధ్య కార్మికులు ప్రతినిత్యం శుభ్రత కార్యక్రమాలను చేపడతారని అలాంటి కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని మాజీ ఎంపీటీసీ పొట్బోళ్ల లతా వెంకట్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని 17 మంది పారిశుద్ధ్య కార్మికులకు మాజీ ఎంపీటీసీ పొట్బోళ్ల లతా వెంకట్ గౌడ్ తన సొంత నిధులతో ఆరోగ్య బీమా చేయించి వారికి బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతుండే వారిని అలాంటివారికి అండగా ఉండాలనే లక్ష్యంతో వారికి బీమా సౌకర్యాన్ని చేయించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రూప గౌడ్, నాయకులు సాయిరాం గౌడ్, అజయ్ కుమార్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ జావిద్ పాషా, కృష్ణమూర్తి, యాదగిరి గౌడ్, ఆంజనేయులు, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఒకరి మధ్య ఒకరికి స్నేహభావం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి
- అటహాసంగా ప్రారంభమైన క్రికెట్ క్రీడలు



నవతెలంగాణ-నర్సాపూర్ : క్రీడలు ఆడటం వల్ల ఒకరి మధ్య ఒకరికి స్నేహభావం పెంపొందుతుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిలు అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాల మైదానంలో నర్సాపూర్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడా పోటీలను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడ లు ఆడడం వల్ల శరీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు మల్లేశం ,శ్రీనివాస్ గుప్తా, రిజ్వాన్, శ్రీనివాస్ గౌడ్, హబీబ్ ఖాన్. క్రీడాకారులు పాల్గొన్నారు

పదో తరగతిలో 10 జీపీఏ సాధించాలి



నవతెలంగాణ-మనోహరాబాద్ : పదో తరగతిలో విద్యార్థులు గ్రేడ్ సాధన లక్ష్యంగా ప్రతి విద్యార్థి మంచిగా చదువుకోవాలని నాయకులు చీర్ల భాస్కర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మనోహరబాద్ గ్రామంలో భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి రోజూ జాతీయ గీతం ఆలపించే విధంగా గ్రామ పంచాయతీ దగ్గర సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా మనోహరా బాద్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీ ఆయమ్మ భాగ్యమ్మకి చిరు సత్కారం చేసి, 2000 రూపాయలు నాయకులు అందజేశారు. అదేవిధంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులలో 10 జి పి ఏ వచ్చిన వారికి 5000 రూపాయల ప్రోత్సాహక బహుమానాన్ని ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులకు స్పెషల్ క్లాసెస్ లో స్నాక్స్ ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రూప గౌడ్, నాయకులు అజయ్ కుమార్, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రారంభం

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలను మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. మండల పరిధిలోని కొచ్చేరువు తండా గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా119, ఇందిరమ్మ ఇళ్ల 86, ఆహార భద్రత (రేషన్) కార్డులు35, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను లాంఛనంగా ఆమె ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సింధూ రేణుక, ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, ఏపీవో లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ పేరుతో దోచుకునేది బారాన ఇచ్చేది చారాన

- జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్

నవతెలంగాణ-కౌడిపల్లి



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వస్తువుపై జీఎస్టీ పేరు మీద దోచుకునేది బారానా కేంద్రం ఇచ్చేది చారాన దానికే ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు అని పేరు పెడితే ఒక్క ఇల్లు కూడా ఇవ్వమని ఎంపీ కేంద్ర హోం శఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడటం సరి కాదని ఆయన మండిపడ్డారు. గతంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకం ప్రతి నిరుపేద కుటుంబాన్ని 100 రోజుల పనితో ఆదాయాన్ని ఇచ్చింది. కానీ ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ జీఎస్టీతో సామాన్య ప్రజల నడ్డి విరిసిందన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ గృహ నిర్మాణ పథకం అనే పేరు పెట్టుమని ఎలా అంటారన్నారు. మీరు కూడా ప్రజల నుంచి ఎన్నుకున్న నాయకులే, కానీ రాష్ట్రాల్లోకి వచ్చాక పార్టీలో పేరు మార్చుకోవడం సర్వసాధారమైందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేటాయించిందన్నారు. కానీ కేంద్ర నుంచి వచ్చేది కేవలం రూ.80 వేలేనన్నారు. 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఎక్కువగా జీఎస్టీ ఆదాయం కేంద్రానికి వస్తుందన్నారు. తెలంగాణ ఆదాయాన్ని గుజరాత్, బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఎక్కువగా నిధులు ఇస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, బీహార్, ఎంపీలను ఎన్డీఏలో కలుపుకోకపోతే మోడీ ప్రధానమంత్రి అయ్యేనా. అందుకే ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి వారికి మద్దతు ఇచ్చిన రాష్ట్రాలకు లక్షల కోట్ల డబ్బులను మంజూరు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన డీపీవో

నవతెలంగాణ టేక్మాల్



టేక్మాల్ మండలం చంద్రు తండ గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను డీపీఓ యాదయ్య అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఆయా పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డిపివో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు లబ్ది పొందడానికి చంద్రు తాండ గ్రామ ఎంపిక కావడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. తహశీ ల్దార్ తులసి రామ్, ఎంపిడివో విఠల్, ఎంపివో రియాజ్ దీన్, వ్యవసాయ అధికారి రాంప్రసాద్,ఆర్ఐ సాయి శ్రీకాంత్, ఏపీవో పొలు, జోగిపేట మార్కెట్ వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, డైరెక్టర్ పాపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలి

నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-పటాన్ చెరు

ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్కుల్‌లోని ఎన్ ఎం ఆర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామపంచాయతీతో పాటు పలు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతీ ఒక్కరూ గణతంత్ర వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ లను దశల వారీగా అమలు చేస్తున్నారని తెలిపారు. జనవరి 26 సందర్భంగా నూతన పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

పైలెట్ ప్రాజెక్టుగా ఇమాంపూర్

నవతెలంగాణ-తూప్రాన్ : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 ప్రభుత్వ సంక్షేమ పథకాలను మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఇమాంపూర్ గ్రామంలో ప్రారంభిస్తున్నట్లు ఆర్డీవో ఎం.జయచంద్రారెడ్డి తెలిపారు. ఇమాంపూర్ లో137 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారిలో సర్వే చేశామని తెలిపారు. గ్రామంలో కొంతమంది కుటుంబాల పిల్లల పేర్లు రేషన్ కార్డులలో రానివారికి అడిషన్ ఆప్షన్ కూడా ఉందన్నారు. గ్రామంలో మొత్తం 154 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు. గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా పథకాలను ప్రారంభించి లబ్దిదారులకు మంజూరు ధ్రువపత్రాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం విజయలక్ష్మి ఎంపీడీవో కే శేషాద్రి డిప్యూటీ తహశీల్దార్ ఎం ప్రభాస్ గ్రామ ప్రత్యేక అధికారి ఎన్ శ్రీకాంత్ పంచాయతీ కార్యదర్శి లావణ్య ఏవో గంగమల్లు ఆర్ఐ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉమ్మన్నగారి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రివర్ణ పతాకం రెపరెపలు..

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మన్నె కిరణ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి సందీప్‌గౌడ్, ఆయుష్మాన్ భారత్ కేంద్రం వద్ద డాక్టర్ సబిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ప్రాథమిక పాఠశాల వద్ద హెడ్మాస్టర్ సుభాష్ బాబు, గ్రామంలోని వివిధ సంఘాల వద్ద సంఘ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కార్యాలయం వద్ద విద్యార్థులకు తహసీల్దార్ బహుమతులు అందజేశారు. నవభారత యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సుభాష్ బాబును ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బోనోల్ల గంగారం, గ్రామ అధ్యక్షులు చెన్నయ్య, సంఘ సభ్యులు నాగేష్, నర్సింలు, కాశీనాథ్ లు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, పిడి అరుణ, ఉపాధ్యాయులు, ఫార్మసిస్ట్ నర్సయ్య, అజీమ్, పిఆర్ఆర్ ట్రస్ట్ చైర్మన్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామాగౌడ్, రమేష్, గోవర్ధన్, కిరణ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

సరఫ్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రామ్ చంద్రారెడ్డి షులు పంపిణీ చేశారు.

సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాలలో ప్రిన్సిపల్ నరసింహ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

పుల్కల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేశ్వర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీల్లో ప్రత్యేక స్పెషలాఫీసర్ల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, పంచాయతీ అధికారులు , స్వచ్ఛంద సంఘాలు యువకులు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలు, సంస్కృతీ కార్యక్రమాలతో అలరించారు. న్యాల్‌కల్ గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండా పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భూపాల్, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, అధికారులు ఏఈ అర్జున్, అవినాష్ వర్మ , మండల ప్రజా ప్రతినిధులు ఏఎంసీ వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి, ముంగి శ్రీనివాస్ రెడ్డి, గుణవంతు పాటిల్, అప్పారావు పాటిల్, సతీష్ తదితరులున్నారు.

ఝరాసంగం : మండల పరిధిలోని ఎల్గోయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకలో స్థానిక ఎస్సై నరేష్ పాల్గొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన అవసరం అందరిపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంగీత గుండప్ప, మాజీ సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్, పంచాయతీ కార్యదర్శి నర్సింలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునిపల్లి : మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ హరినందన్ రావు, బుదేరా పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజేష్ నాయక్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ భీమ్‌సింగ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని గ్రామాల్లో గ్రామ కార్యదర్శులు, అదే విధంగాఅంబేద్కర్ యువ సంఘాల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి.. గణతంత్ర వేడుకలను ఘనంగా నిరహించారు.

కోహిర్ : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాలశంకర్, ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భారతి, పోలీస్ స్టేషన్లో ఎస్సై సతీష్‌లు జాతీయజెండాను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

కొండాపూర్ : మండల పరిధిలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ త్రివర్ణ పథకాన్ని ఎగరవేసి వందన సమర్పణ చేశారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద, ప్రయివేటు విద్యా సంస్థలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు.













షేక్ సద్దాం సేవలు అభినందనీయం

నవతెలంగాణ-కొండాపూర్



గంగారం గ్రామానికి చెందిన షేక్ సద్దాం సేవలు నేటి తరానికి ఆదర్శం అని.. అలాగే అభినందనీయమని కొండాపూర్ వైద్యాధికారి అనుదీప్ అన్నారు. పల్లె దవాఖానా పరిస్థితులు గమనించి సొంత నిధులతో పలు అభివృద్ధి పనులు చేయించి మనస్తత్వాన్ని చాటుకున్నారన్నారు. లక్ష్మీనారాయణ, డాక్టర్ గీతాంజలి, ఏఎన్ఎం సరళతో కలిసి ఆయన్ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం షేక్ సద్దాం మాట్లాడుతూ.. ఎదుటివారికి సహాయం చేసినప్పుడు దొరికే సంతోషం.. మరి ఇక్కడ దొరకదన్నారు. తన తల్లిదండ్రులను చూస్తూ ఇది నేర్చుకున్నానన్నారు.

ఉపాధ్యాయుల సస్పెన్షన్ సరికాదు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండలంలోని ఏపీహెచ్‌బి కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న నాగరాణి, మంజుల, శారద అనే ముగ్గురు ఉపాధ్యాయునులను విద్యార్థులతో పని చేయిస్తున్నారనే నెపంతో సస్పెండ్ చేయడం అన్యాయమ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు అన్నారు. ఈ మేరకు ఆదివారం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుని కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్ట ర్‌ని కలిసి సంఘటన పై వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల కాంపౌండ్ వాల్ పనులు జరుగుతున్న సందర్భంగా కంకర, చిన్నచిన్న రాళ్లు వేసి ఉన్న దాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి శుభ్రం చేసుకొని రిపబ్లిక్ డే కార్యక్రమాన్ని జరపడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న సంద ర్భంలో.. విలేకరి అనే పేరుతో వచ్చిన ఒక వ్యక్తి కనీసం ఉపాధ్యాయులతో మాట్లాడకుండా ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేసి అధికారులకు పంపాడన్నారు. కక్షపూరిత ధోరణితో ఉపాధ్యాయు లను కఠిన చర్యలకు లోను చేయడం సమంజసం కాదన్నారు. అధికారులు కనీసం ప్రాథ మిక విచారణ జరుపకుండా ఫోటోలు చూసి ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు వేయడం అన్యాయ మన్నారు. ప్రాథమిక విచారణ జరిపించి, వారి నుండి సంజాయిషీ తీసుకోకుండా ఏకంగా విధుల నుండి సస్పెన్షన్ చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యక్షులు జే.కాశీనాథ్ కోశాధికారి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శిలు ఎం.నరేష్,అరుణ శ్రీ, నాయకులుఅంజయ్య, విట్టల్,ప్రగతి, నర్సింలు,మధురవేణితదితరులు పాల్గొన్నారు.

కాల్వ పూడుస్తున్న వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ వనం చెరువు వద్ద ఇరిగేషన్ కాలువ పూడుస్తున్న వారిపై కొల్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలోని వనం చెరువు(జి) బ్లాక్ సమీపంలో ఆదివారం ఇరిగేషన్ కాలువను కొందరు పైపులు వేసి అక్రమంగా పూడ్చేందుకు ప్రయ త్నించారు. ఇరిగేషన్ ఏఈ సంతోషిని సంఘటన స్థలానికి చేరుకొని అక్రమంగా పైపులను, మొరమ్ మట్టితో ఆ ప్రాంతంలో పనులు చేస్తున్న విషయం తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు అక్రమంగా పనులు చేస్తున్న దాసు, ఉదయ్ ఇద్దరిపై కేసు నమోదు చేశారు. సంఘటన స్థలం వద్ద పనులు చేస్తున్న జెసిబి, క్రేన్, లెవెలింగ్ మిషన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ప్యాడ్లు, జామెంట్రీ బాక్స్ పంపిణీ

నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని సుల్తాన్పూర్ గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుల్తాన్పూర్ హెల్పింగ్ యాడ్స్ గ్రూప్ సభ్యులు 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్ లు అందజేశారు. వాటిని మన్నె బాల్‌రాజ్ ఇప్పించారు. నంతరం ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు పూలదండ,శాలువాలతో సన్మాని ంచా రు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ గ్రూప్ అధ్యక్షులు నేత సురేష్ ఉపాధ్యక్షులు మంగ శ్రీనివాస్ కార్యదర్శి ఆంజాత్. శేఖర్ యాదవ్ మహమ్మద్ ఖాజ మెధీన్ కమర్రోధిన్, మాజీఎంపీటీసీ మాణిక్‌రెడ్డిఅంగన్వాడిటీచర్స్ పాల్గొన్నారు.

సంక్షేమ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ గ్రామంలో ఆదివారం ప్రజాపాలనలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను లబ్దిదారులకు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ శెట్కార్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరు ఇట్టి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, కర్నె శ్రీనివాస్, శంకరయ్య స్వామి,పిసిసి సభ్యులు,శివ రాథోడ్ యూత్ కాంగ్రెస్ రాష్ట ఉపాధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రమేష్ చౌహాన్, తహేర్ అలి తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు : మండలంలోని రామేశ్వరం మండ గ్రామంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన 218 లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అందజేశారు.పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు చేయూతను అందిస్తున్నామన్నారు. నిరుపేదల సొంతింటి కల సహకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డీసీఓ శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, తహసిల్దార్ రంగారావు, తాజా మాజీ సర్పంచ్ అంతి రెడ్డి గారి ధరణి అంతిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



హెల్మెట్‌తో ప్రయాణం సురక్షితం

నవతెలంగాణ-పటాన్‌చెరు

సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ గ్రామంలో మేరా ఇండియా సోషల్ సర్వీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని డెలివరీ బాయ్స్ కి హెల్మెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక చిన్న నిర్లక్ష్యం కుటుంబాన్ని రోడ్డుపాలు చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం జరుగుతున్న ద్విచక్ర వాహనం ప్రమాదాల్లో 87 శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం మూలంగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేరా ఇండియా సోషల్ సర్వీస్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. సమాజ హితం కోసం స్వచ్ఛంద సంస్థలు పనిచేయాలని ఆయన సూచి ంచారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సీఐ వినాయక్‌రెడ్డి, ఇస్నాపూర్ మాజీ సర్పంచ్‌లు వెంకట్ రెడ్డి, బాలమని శ్రీశైలం, మ ల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి, నాయ కులు మెరాజ్ ఖాన్, రామకృష్ణ, సంస్థ నిర్వాహకులు మహమ్మద్ తన్వీర్, షేక్ ఆరిఫ్, సలీమ ఎద్దీన్, ముబీన్‌ఖాన్, అబేద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వ మతాల సారాంశం ఒక్కటే

చర్చి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ-రామచంద్రాపురం

అన్ని మతాల సారాంశం ఒక్కటేనని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని సెయింట్ ఆర్నాల్డ్స్ పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన సెయింట్ ఆర్నాల్డ్ చర్చిని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చి అభివృద్ధికి పది లక్షల రూపాయల సొంత నిధులను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా నిరుపేద లకు అండగా నిలవడంతో క్రైస్తవ మిషనరీలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పెంపొంది ంచుకోవాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు సంబంధించిన ప్రార్థన స్థలాల



నిర్మాణాలకు, అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు. 20కి పైగా చర్చిలను సైతం సొంత నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, ప్రమోద్ గౌడ్, చర్చి సభ్యులు పాల్గొన్నారు.

ఉప్పరపల్లితాండాలో పాత పంటల జాతర

నవతెలంగాణ-జహీరాబాద్

డీడీఎస్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా చేపడుతున్న పాత పంటల జాతర ఆదివారం.. మండలంలోని ఉప్పరపల్లితాండాకు చేరుకుంది. కాగా పాత పంటల జాతరను ఘనంగా స్వాగతం పలికారు. గిరిజనులు డప్పు వాయిద్యాలతో పాత పంటల జాతర బండ్లకు స్వాగతం పలికి తాండాలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమలి బాయి, జార్జి బాయలు మాట్లాడుతూ.. తమకంటూ ఓ సంఘాన్ని ఏర్పాటు చేసి.. పంటలు నాటే విధానంతో పాటు పండించిన పంటలను మార్కెట్‌కు తరలించి డబ్బులు సంపాదిం చేందుకు కావాల్సిన సహకారాలన్నీ చేయడంతోనే డీడీఎస్ జాతర పట్ల ఆకర్షితులయమన్నారు. తమ



తాండాలో ఉన్న చిన్న చిన్న పొలాలను సైతం పట్టణంలోని సాఫ్ట్వేర్ ఉద్యోగులు దత్తత తీసుకొని తాము పండిస్తున్న పంటలకు ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో పాటు పంటలను సైతం తీసుకుపోవడంతో ఆర్థికంగా బలపడు తున్నావన్నారు. ఈ కార్యక్రమంలో జాతర బృందంతో పాటు రుకీబాయి, సోనీ బాయి, ఝాన్సీ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిద్ధిపేట

గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో..76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను పూజల గోపికృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంప మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, ముద్దం లక్ష్మి, కలిమోదిన్, బు చ్చిరెడ్డి, వాహబ్, మంద పాండు, అజ్మత్, శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, సాంబమూర్తి, జనార్దన్ రెడ్డి, వనజ, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

లాల్ కమాన్ పైన..76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలోని లాల్ కమాన్ పైన మున్సిపల్ చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, కౌన్సిల్, కో ఆప్షన్ సభ్యులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ అశ్రిత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. లో లెవల్ వాటర్ ట్యాంక్ లో సైతం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో కమిషనర్ పాల్గొన్నారు. పొడిచెత్త సేకరణలో అత్యధిక ప్రతిభ కనబరిచిన పారిశుద్ధ కార్మికులకు ప్రశంస పత్రం అందజేసి, సన్మానించారు.

తొగుట: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తొగుట పోలీస్ స్టేషన్ లో సీఐ ఎస్కే లతీఫ్, పీహెచ్సి వైద్య అధికారి డాక్టర్ రాధా కిషన్, ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద కార్యదర్శి శ్రీనివాస్, విద్యుత్ ఏఈ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, పశు వైద్య అధికారి డాక్టర్ రమేష్, తహసిల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ శ్రీకాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాంపూర్ జూనియర్ కళాశాలలో ప్రిన్స్ పాల్, రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్, మండల వ్యాప్తంగా ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి పాఠశాలల్లో టీచర్లు, తొగుట వడ్డెర కాలనీ 4వ అంగన్వాడీ సెంటర్లో, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యువజన సంఘాలు 76వ గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ జండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో కాన్గల్ సొసైటీ కార్యాలయం ఆవరణలో సొసైటీ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మెన్ మాట్లాడుతూ స్వాతంత్రం ఏర్పాటు అనంతరం దేశ ప్రజల అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రాజ్యాంగా న్ని గొప్ప విష యం అన్నారు. అనంతరం రైతు లకు, మండ ల ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్ష లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ యాదగిరి, డైరెక్టర్లు నారాయణరెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్రీధర్, సీఈఓ గంగారెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు: 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం నంగునూరు మండలంలో జాతీయ పతాకావిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంగునూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయం, గాంధీ విగ్రహం అంబేద్కర్ విగ్రహం వద్ద పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు పద్మావతి, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్, ఎంఆర్సీ కార్యాలయం, నర్మెట ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, గ్రంథాలయం వద్ద లైబ్రేరియన్ ఉమాపతి, జూనియర్ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ జ్యోతి, సామాజిక ఆసుపత్రి వద్ద డాక్టర్ రాకేశ్, సొసైటీ కార్యాలయం ముందు చైర్మెన్ కోల రమేష్ గౌడ్, రాజగోపాల్ పేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రధాన ఆచార్యులు ఎ. గోవర్ధన్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఎం.డి







అసీఫ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో బి.లక్ష్మప్ప, వెలుగు కార్యాలయం ముందు ఐకేపీ ఏపీఎం మహిపాల్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ జి. సరిత జెండా ఆవిష్కరించారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, వివిధ కుల సంఘాల వద్ద అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల ముందు మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. అధికారులు, విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించి ర్యాలీలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులతో రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేషాధారణాలను, జవహర్లాల్ నెహ్రూ, భరతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే వేషాధరనలో విద్యార్థులు అలరించారు. ప్రభాత బేరీలో గ్రామస్తులు అందరూ వీరితో ఫోటోలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు: మండల కేంద్రమైన ములుగు సహకార బ్యాంకులో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో శర్మ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విజయ్ కుమార్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్లో ఏడి శ్రీనివాస్, మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రత్యేక అధికారులు ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు. నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్ : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం హుస్నాబాద్ పట్టణం, గ్రామాల్లో అధికారులు ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. హుస్నాబాద్ పట్టణంలోని గాంధీ చౌక్ లో మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మల్లికార్జున్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. హుస్నాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో రామ్మూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు. హుస్నాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ సతీష్, సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి జాతీయ జెండాను గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తాహసిల్దార్ రవీందర్ రెడ్డి , ఎస్సై తోట మహేష్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, డీఎల్ పిఓ వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ ఏడిఏ శ్రీనివాస్, ఏవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ..బీఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ కార్యాలయం మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించిన జాతీయ జెండాను ఎగుర వేశారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ









కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ వైస్ చైర్మెన్ బంక చందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, చిత్తరి రవీందర్, వెన్న రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొండపాక: కొండపాక మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సమీకృత కార్యాలయ సముదాయం వద్ద, గ్రామపంచాయతీ ల వద్ద , పాఠశాలల వద్ద, యువజన సంఘాల వద్ద జాతీయ పతాకాలను ఈ సందర్భంగా ఆయా గ్రామాల పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి

రాయపోల్: రాయపోల్ మండల పరిధిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు,యువజన సంఘాలు, అంగాన్వాడి కేంద్రాలలో 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రఘుపతి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో బాలయ్య, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ దివ్య, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో నరేష్, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం కిషన్, గ్రామ పంచాయతీ వద్ద ప్రత్యేక అధికారి ఎంపీడీవో బాలయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ మహారాజ్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద గ్రామ అధ్యక్షులు స్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాజిరెడ్డి, బీజేపీ కార్యాలయం వద్ద రాజు గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగరాజు, కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ సుగంధాలత, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి , అంగన్వాడీ కేంద్రాల వద్ద రేఖ, ఆగమ్మసంతోష,అంబేద్కర్ సేవాసమితి కరుణాకర్, జాతీయ జెండా ఆవిష్కరణ చేసి 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26 జనవరి 1950 రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు సర్వసత్తాక, సార్వభౌమాధికార, అసమానతలు లేని ప్రజాస్వామిక పరిపాలన కొనసాగించాలని ఆకాంక్షతో మహనీయుడు డా.బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించి ఈ దేశానికి అందించిన మహెూన్నత నేత అని ఆయన సేవలను ఈ దేశానికి ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ ముత్తాలీఫ్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్ పాల్గొన్నారు.

దుబ్బాక : రిపబ్లిక్ డే సందర్భంగా ఆదివారం దుబ్బాక మండల పరిధిలోని సీఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కాంగ్రెస్ దుబ్బాక మండల









అధ్యక్షులు కొంగర రవి ఎగరవేశారు. కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్, నర్మెట యేసురెడ్డి, మచ్చ శ్రీనివాస్ ఆకుల భరత్ ,శ్రీరామ్ నరేందర్,రాజిరెడ్డి,కిషన్ రెడ్డి పలువురున్నారు.

గజ్వేల్ : గజ్వేల్ పట్టణంలో ఆదివారం ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నరసయ్య, మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి జాన్ వెస్లీ, గజ్వేల్ మున్సిపల్ కోర్టు వద్ద జడ్జి ప్రియాంక, తాసిల్దార్ కార్యాలయం వద్ద శ్రావణ్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రవీణ్, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ సైదా జెండాలు ఆవిష్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఎఫ్డిసి మాజీ చైర్మెన్ ప్రతాపరెడ్డి జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో పలుచోట్ల జెండా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్: 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడివో ఆశోక్, తహశీల్దారు కార్యాలయం వద్ద తహశీల్దారు ఆరిఫా, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ దామోదర్, వ్యయసాయ కార్యాలయం వద్ద ఎవో అనిల్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డా.దీపా, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మీ, గ్రామ పంచాయతీల వద్ద, ప్రత్యేక ఆధికారులు, యువజన సంఘాల నాయకులు, వివిధ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఎగరవేశారు. జెండా పండుగ కార్యక్రమానికి మర్కుక్ అజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటిసీ మాజీ యెంబరి రామచంద్రం యాదవ్, మర్కుక్ మాజీ సర్పంచ్ భాస్కర్, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మర్కుక్ వద్ద ప్రదానోపాద్యాయులు వెంకటేష్,యువజన సంఘాల నాయకులు, తదితరులున్నారు.

మిరుదొడ్డి: అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో 76వ గణతంత్ర వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, సేవాదళ్ అధ్యక్షులు పాతూరి భూపాల్ రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు ఎల్లన్న గారి వంశీధర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతికి క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో కంటా రెడ్డి, తిరుపతి రెడ్డి తమ్ముడు, శ్రీనివాస్ రెడ్డి మరణిం చాడు. ప్రథమ వర్ధంతి సందర్భంగా గత 15 రోజుల నుంచి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు సహజమని ఎవరు కలత చెంద వద్దన్నారు. మండలంలోని యువత క్రీడలలో మంచి పట్టు సాధించి జాతీయస్థాయిలో ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నాను అన్నారు. క్రీడాకారులకు మేఘన హాస్పిటల్ ఎండి కే తిరుపతిరెడ్డి టీ షర్టులను అందజేశారు. మొత్తం 32 టీములు పాల్గొనగా మొదటి బహుమతి నస్కల్ క్రీడాకారులు కప్పు కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతి కల్వకుంట క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా నగదు బహుమతిగా రూ.20,000లు నస్కల్ క్రీడాకారులకు, ద్వితీయ బహుమతి నగదు కల్వకుంట క్రీడాకారులకు రూ.10,000లు అందజేయ డం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట పీఎసీఎస్ చైర్మెన్ అందే కొండల్ రెడ్డి, మహేంద్ర చైర్మెన్ మదన్ మోహన్ రావు, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి, కల్వకుంట మాజీ ఎంపీటీసీ చింతల స్వామి, అందే మాధవరెడ్డి, రెడ్డి శెట్టి రవీందర్ , అందేనరసింహారెడ్డి, హనుమాన్ల తిరుపతిరెడ్డి, రంగా నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రత్నాపూర్‌లో మాజీ జెడ్పీటీసీ ఆర్థికసాయం



నవతెలంగాణ-శివ్వంపేట

ఆపదలో ఉండే బాధిత కుటుంబాలను ఆదుకునే జిల్లా ప్రణాళిక మాజీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త మండలంలోని రత్నాపూర్ గ్రామంలో మరో బాధిత కుటుంబానికి ఆర్థిక సహకారం అందించారు. గ్రామానికి చెందిన ఉట్ల రాజు ఇటీవలే మరణించగా పార్టీ వర్గాల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్త తన స్వంతంగా 5 వేల రూపాయల ఆర్థికసాయంతో పాటు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను ఆదివారం గ్రామ నాయకులు చిక్కుడు బాలేష్, బొగ్గుల శ్రీనివాస్ కుమ్మరి శంకర్ చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ బాధితులను ఆదుకోవడమే తన లక్ష్యమన్నారు. గ్రామానికి ఎన్నో రకాలుగా తన స్వంతంగా సహకారం అందిస్తూనే,బాధిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్తకు రత్నాపూర్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

మైత్రి క్రికెట్ క్లబ్ సేవలు అభినందనీయం



నవ తెలంగాణ-పటాన్ చెరు

పటాన్ చెరు పారిశ్రామిక వాడలో మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న 35వ మైత్రి క్రికెట్ ఇన్విటేషన్ ట్రోఫీ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు నియోజకవర్గంలో యువ క్రికెటర్లను తయారు చేయడంలో మైత్రి క్రికెట్ క్లబ్ సేవలను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. క్రీడలకు కేంద్రంగా మైత్రి మైదానాన్ని తీర్చిదిద్దామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఫైనల్స్ లో ఎస్సార్ ఏ జట్టుపై మురాజ్ సీసీ జట్టు ఘనవిజయం సాధించింది.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, ఎస్సార్ ట్రస్ట్ చైర్మన్ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి మండలంలోని కలపగూరు గ్రామంలో గల సీఎస్ఐ చర్చి వద్ద జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కారణ కార్యక్ర మంలో ఆ చర్చి పాస్టర్ ప్రవీణ్ కుమార్, కమీటీ సభ్యులు, యువకులు, మహిళలు, సంఘస్తులు పాల్గొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు








నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్, ఎంపీ డీవో, పోలీస్ స్టేషన్, అగ్రికల్చర్ ఏవో, ప్రభుత్వ పాఠశాలలు, కుల సంఘాలు, బురుగుపల్లి ఎస్బిఐ బ్యాంక్, ప్రైవేట్ పాఠశాలలు అన్ని ప్రభుత్వ కార్యాల యాలలో రిపబ్లిక్ డే వేడుకలను ఆదివా రం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని బూరుగపల్లి వివేకానంద స్కూల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన లు అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సింధూ రేణుక, ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, హవేలీ ఘనపూర్ ఎస్సై సత్యనారాయణ, మండ ల వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి, మండ లంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, బూరుపల్లి వివేకానంద పబ్లిక్ స్కూల్ లో డాక్టర్ రామ్ రెడ్డి,మాజీ ప్రజా పతినిధులు, పాల్గొన్నారు.

వెల్దుర్తి :ఉమ్మడి వెల్దుర్తి మాసాయిపేట్ మండలాల వ్యాప్తంగా గణతంత్రదినో త్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. 76వ గణతంత్ర దినోత్స వం పురస్కరించుకొని పంచాయ తీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దా ర్లు కృష్ణ, జ్ఞాన జ్యోతి గాంధీ చౌరస్తా వద్ద తాజా మాజీ సర్పంచులు అముద భాగ్యలక్ష్మి ఆంజనేయులు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఉమాదేవి శ్రీ శక్తి భవనం వద్ద శంకరయ్య పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రాజు ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయు లు వెటర్నరీ ప్రైమరీ హెల్త్ సెంటర్ సంబంధిత అధికారులు ఎంఆర్సి ఎంఈ ఓ యువజన సంఘం నాయకులు జాతీ య జెండాను ఆవిష్కరించారు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో విద్యార్థు లు ఆకట్టుకున్నారు. శెట్టిపల్లి కలాం హైస్కూల్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి వేషధారణలో విద్యార్థిని అందర్నీ ఆకట్టు కుంది ఆయా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు గత నాలు గు రోజుల నుంచి నిర్వహించిన ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యా ర్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

నార్సింగి: మండల వ్యాప్తంగా 76 వ గణతం త్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో షేక్ కరీం ఆవిష్కరిం చగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడి ఓ ఆనంద్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్, రైతు వేదిక లో మండల వ్యవసాయ అధికారి యాదగిరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మండల వైద్య ఆరోగ్య అధికారిని రేఖ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంచార్జీ ప్రధాన ఉపాధ్యాయుడు పూర్ణచందర్ రావు, నార్సింగి గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఈఓ నాగభూషణం, మండల పరిధి గ్రామ పంచాయితీ లలో స్థానిక పంచాయితీ కార్యదర్శులు జాతీ య జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణ అనం తరం ర్యాలీ నిర్వహించారు. తదనం తరం పాఠశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థు లు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

శివ్వంపేట: భారత దేశ 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాలలో పాటు మండల కేంద్ర మైన శివ్వంపేటలో వాడవాడల మువ్వె న్నెల జెండాలను ఎగురవేశారు. తహసి ల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ కమలాద్రి, మండల పరిషత్ కార్యాల యం ముందు ఎంపీడీఓ నాగేశ్వర్, పీఎసీఎస్ బ్యాంకు ముందు చైర్మెన్ వెంకట్రాంరెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ సాయిసౌమ్య, ఎంఆర్సీ ముందు ఎంఈఓ బుచ్చనాయక్, గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు కార్యదర్శి రమాదేవి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ షఫీయోద్దిన్, ఎంపీఓ తిరుపతి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, గిర్ధవర్ కిషన్, అధికారు లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిజాంపేట: మండలంలోని వివిధ గ్రామాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వ హించారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీనివా స్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్ కుమార్, రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజిరెడ్డి, సబ్ స్టేషన్‌లో ఏఈ గణేష్ కుమార్, గ్రామపంచాయతీలో పంచా యతీ కార్యదర్శి నర్సింలు, జెండా లు ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా తహసిల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ జనవరి 26వ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు పరిపాలన సౌలభ్యం కోసం రచించిన రాజ్యాం గంను ప్రతి ఒక్కరూ గౌరవిం చుకోవాలన్నారు.

మనోహరాబాద్ : మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికా రులు, కుల సంఘాల నాయకులు, ప్రజ లు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి ఘనంగా నిర్వహిం చారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఉమ్మడి మండ లాల పీఎసీఎస్ చైర్మెన్ మెట్టు బాల కృష్ణారెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీ ల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంక టేశ్వర్లు, పోలీస్ స్టేషన్లో ఎస్సై సుభాష్ గౌడ్, వివిధ కుల సంఘాలలో అధ్యక్ష కార్యదర్శులు తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-నార్సింగి : బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాల యంలో తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబుల ఆధ్వర్యంలో లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన ఎండీ రహీముద్దీన్, సత్తవ్వ, జెట్టి కిష్టయ్య, వల్లూరు కు చెందిన లక్ష్మి నారాయణలు అనారోగ్యానికి చికిత్స పొంది సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆదివారం వారికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ పార్టీ, నాయకులు పేదలకు, బాధితులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ యోగి, పార్టీ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, వల్లూరు గ్రామ అధ్యక్షుడు అబ్దుల్ వహీద్, మాజీ వార్డు సభ్యులు ఫరీద్, గణేష్, పార్టీ నాయకులు రామీ రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేగుంట ఎంఈఓ నీరజ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఎంఈఓ నీరజ, బహుమతుల ప్రదాత అయిత పరంజ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రఘుపతి లు విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు ఉపాధ్యాయులను విద్యార్థులను ఆకట్టుకున్నాయి. అలాగే బ్రిలియంట్ ప్రైవేట్ పాఠశాలలో గణతంత్ర వేడుకలతో పాటు విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, మనోహర్ రావు, వెంకటేష్, రేఖ, శారద, రాజేశ్వర్,సుధాకర్ రెడ్డి, సురేందర్,రమాదేవి, రమ, భవాని,శ్రీవాణి,ఉమాదేవి, ఉమామహేశ్వరి, బ్రిలియంట్ ప్రైవేట్ పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బడి పిల్లలకు బహుమతులు

నవతెలంగాణ-నార్సింగి : మండల పరిధి.లోని పెద్ద తాండా యువకుడు నేటి యువతకు ఆదర్శం గా నిలిచాడు. తాండా లోని మండల ప్రజా పరిషత్ పాఠశాల లోని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించగా గ్రామానికి చెందిన నితిన్ తన స్వంత డబ్బులతో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం నితిన్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి పిల్లల పైనే ఆధారపడి ఉందని, చదువుతో పాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలన్నారు. ఆటలతో ఎదుగుదల, ఆరోగ్యం కలుగుతుందని, పిల్లల లో ఆటల పట్ల ఆసక్తి పెరిగేలా తనకు తోచిన విధంగా తన వంతు సహకారం అందించానని అన్నారు. నితిన్ పెద్ద మనస్సుతో చేసిన పనికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నందు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాషా నాయక్ ప్రశంసించారు. యువత నితిన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచి పనులు చేస్తూ మంచి పేరును సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఛత్రియా నాయక్, పంచాయితీ కార్యదర్శి వినోద్, శంకర్ పాల్గొన్నారు.

లబ్దిదారులకు ప్రమాణ పత్రాలు అందజేత

నవతెలంగాణ-నార్సింగి : రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న నూత`న పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం మండల పరిధి గ్రామమైన వల్లూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలకు సంబంధించిన రైతు భరోసా 397, కొత్త రేషన్ కార్డులు 51, ఇందిరమ్మ ఇల్లు 125, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 41 లబ్దిదారులకు మండల ఎంపీడీవో ఆనంద్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి డి.ఎల్.పి.ఓ యాదయ్య చేతుల మీదుగా ప్రమాణ పత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, పథకాలలో అర్హులుగా పేర్లు రాని వారు కలత చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ కరీం, మండల వ్యవసాయ అధికారి యాదగిరి, ఎంపీఓ షేక్ సయీద్, ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, ఎస్ఐ అహమ్మద్ మోహిఉద్దీన్, నాయబ్ తహసీల్దార్ అనూష రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ ఎంప్లాయ్‌గా ఏంఆర్ఓ షేక్ కరీం

నవతెలంగాణ-నార్సింగి

గణతంత్ర దినోత్సవ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టరేట్ లో నార్సింగి మండల తహసిల్దార్ షేక్ కరీంకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు "బెస్ట్ ఎంప్లాయ్" ప్రశంసాపత్రం అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిలు షేక్ కరీంకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు తహసీల్దార్ షేక్ కరీంను అభినందించారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా షేక్ కరీం మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో ఇంకా మంచి పట్టుదలతో పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలను అందిస్తానన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
సోమవారం | 27-01-2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల ప్రారంభ దృశ్యమాలిక

















